

శ్రీ దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 4 డిసెంబర్ 2025 పేజీలు 8


# ప్రకృతి సంపదకు గండి

- దర్జాగా గుట్టలను తవ్వుడే తవ్వుడు
- అప్పంపల్లి గ్రామంలో మట్టి కోసం జెసిపితో నింపుతున్న ఎర్రమట్టి తొలగించిన చెట్లు
- మొద్దు నిద్రలో మైనింగ్ భూగర్భ శాఖ
- రెవెన్యూ అధికారులు మేము ఎవ్వరికీ పర్మిషన్ ఇవ్వలేదు



అక్రమంగా ఎర్ర మట్టి నింపుతున్న జెసిపి

**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం అప్పంపల్లి గ్రామం నీటికాలు పక్కన ఎర్రగుట్ట సమీపంలో ఆ గ్రామానికి సంబంధించిన వ్యక్తులు అక్రమంగా నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా జెసిపి సహాయంతో అక్కడున్నచెట్లను తొలగిస్తూ ఎర్ర మట్టిని టీప్పల సాయంతో తరలిస్తున్నారు. చుట్టుపక్కల వ్యవసాయ భూములు ఉన్నాయన్న సొయ్యి లేకుండా ఇష్ట రాజ్యంగా తవ్వకాలు చేపట్టారు దీంతో అక్రమమొరం వ్యాపారులకు మూడుపువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా అడ్డంగా మొరం తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఇలా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సైతం గండి కొడుతున్నారు. ప్రవేట్ ప్రభుత్వ భూములు అనే తేడా లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టారు. నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం నుంచి మొరం తవ్వకాలు చేసుకోవడానికి సంబంధిత శాఖల అధికారుల సిఫార్సులతో ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది ఈ దరఖాస్తు ఆధారంగా మండల తాసిల్దార్ ప్రత్యేక అనుమతులు మంజూరు చేశారు. కానీ ఇవన్నీ పాటించకుండానే ఇష్టానుసారంగా ఎక్కడ ప్రభుత్వ ప్రైవేటు భూములు కొండలు గుట్టలు ఉంటే అక్కడ అకంగా మొరం తవ్వకాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనమహొూత్సవం కార్యక్రమంతో వేల లక్షలు ఖర్చు చేసి మొక్కలను నాటు ఉంటే అక్రమ మొరం వ్యాపారాసులు జెసిపిద్వారా వాటిని తొలగించడం జరుగుతుంది. అక్రమ తవ్వకాలను నిలువరించాల్సిన మైనింగ్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి చూడడం లేదనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం కండ్లు తెరిచి అక్రమ మొరం తవ్వకాలను నిలిపివేయాలని కోరుతున్నారు మరి ప్రభుత్వ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. అక్రమ మొరం తగిలింపు పై స్థానిక ఎమ్మార్వో రామకోటి నీ చారవాణి ద్వారా వివరణ అడగగా మేము ఎవరికి ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు.



ప్రకృతి సంపదన మట్టి కోసం చెట్లను తొలగించిన దృశ్యం

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన, అభ్యర్థిత్వ ఉపసంహరణ , తుది పోటీ అభ్యర్థుల జాబితా సిద్ధం చేసే విధానాలపై బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వెబెక్స్ కాన్ఫరెన్స్ శిక్షణా కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలను పరిశీలించే సందర్భంలో సరియైన, చట్టబద్ధమైన కారణాలు లేకుండా నామినేషన్ పత్రాలను తిరస్కరించరాదని, సరైన కారణం ఉన్నప్పుడే తిరస్కరణ చేపట్టవలసిందని స్పష్టం చేశారు. అభ్యర్థిత్వ ఉపసంహరణ విషయంలో, పోటీ చేస్తున్న అభ్యర్థులు స్వయంగా లేదా వారి రాతపూర్వక అధికారం పొందిన ప్రతినిధుల ద్వారా సమర్పించిన ఉపసంహరణ నోటీసులనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఉపసంహరణకు ఏడవరోజు సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే గడువు ఉంటుందని, ఉపసంహరణ చేసిన తర్వాత తిరిగి ఉపసంహరణ రద్దు చేసుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత, పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితాను నమూనా పత్రం–9 ప్రకారం రూపొందించవలసి ఉంటుందని సూచించారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తెలుగు వర్ణమాల క్రమంలో నమోదు చేయడం తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధన అని, అందుకోసం రిటర్నింగ్ అధికారుల పుస్తకం లోని సూచనలను పూర్తిగా చదివి అర్థంచేసుకోవాలని సూచించారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, ఆర్డిఓ నవీన్,ట్రైనీ డి.పి.ఓ నిఖిత, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడం పోలీసుల ప్రాధాన్య భాద్యత

## - ఎన్నికల భద్రతపై జిల్లా పోలీసుల సిద్ధతను పరిశీలించిన డి.ఐ.జి. చౌహాన్



**గద్వాలసూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిస్తూ, జోగులాంబ జోన్ డి.ఐ.జి. ఎల్.ఎస్. చౌహాన్ బుధవారం గద్వాల్ జిల్లాను సందర్శించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులు ఇచ్చిన వివరాలను విశ్లేషించి, పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకూడదనే దృక్పథంతో స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ. ప్రతి ఓటరు భయపడకుండా, స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడం పోలీసుల ప్రాధాన్య భాద్యతఅని చెప్పారు. జిల్లాలోని సున్నితమైన, అతి సున్నిత బూత్‌ల పరిస్థితిని అధ్యయనం చేసిన డి.ఐ.జి. ప్రత్యేక పహారా బృందాలు, రాత్రి నిఘా, ఇంటెలిజెన్స్ సేకరణపై మరింత దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో

మిగతా 2లో

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

- దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు
- వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత మన అందరిది
- ప్రతి నెలా చివరి శనివారం దివ్యాంగులకు ప్రజావాణి తరహా కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం"తో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ( స్కిల్ డెవలప్మెంట్)లో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్/ జిల్లా సంక్షేమ అధికారి సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని రంగాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతినెలా చివరి శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజావాణి తరహాలో దివ్యాంగుల సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుందని, దివ్యాంగులు కలెక్టరేట్ కు వచ్చి తమ సమస్యలు తెలిపితే అక్కడే ఉన్న సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయని, ప్రతీశాఖలో ఉండే పథకాల గురించి వివరిస్తామని చెప్పారు. దివ్యాంగులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల కోసం కొన్ని ప్రత్యేక పథకాలు ఉన్నాయని, కానీ వాటి గురించి అవగాహన లేకపోవడం వల్ల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవడం లేదని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న యూడీఐడీ కార్డులకు గాను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
4 డిసెంబర్2025

## స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడం పోలీసుల ప్రాధాన్య భాద్యత

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు లేదా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే కార్యకలాపాలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా పెండింగ్ వారెంట్లు, బైండోవర్ కేసులు, దుర్మార్గుల కదలికలపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, చట్టవిరుద్ధ చర్యలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన బందోబస్తు ప్రణాళికలను డి.ఐ.జి. కి వివరించిన జిల్లా ఎస్పీ, శాంతి భద్రతలను విషయంలోను అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. సమీక్షసమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

## పదవి కోసం పన్ను కడుతున్న నేతలు



**లింగాల, సూర్యన్యూస్:** నామినేషన్లు వేసేందుకు గ్రామ పంచాయతీలకు ఎటువంటి బకాయిలు ఉండరాదన్న నిబంధనలు సత్ఫలితాలు ఇస్తున్నది. పదవుల కోసం నాయకులు తమ పేర్ల మీద ఉన్న బకాయిలు కట్టేందుకు గ్రామ పంచాయతీల బాట పట్టారు. గ్రామపంచాయతీల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్లు స్థానాలకు పోటీ చేసేందుకు నామినేషన్ల స్వీకరణ బుధవారం మొదలైంది. నామినేషన్ల స్వీకరణ కు గ్రామ పంచాయతీలకు ఎటువంటి బకాయిలు లేవని నో డ్యూస్ సర్టిఫికెట్ లింకు పెట్టడంతో సంవత్సరాల తరబడి పన్నులు కట్టని మొండి బకాయిలు వసూలు కావడం గమనార్హం. నామినేషన్ వేయడానికి కుతూహలం చూపిన నాయకులు, అభ్యర్థులు పంచాయతీ లకు పన్నులు చెల్లించి రషీద్ పొంది నామినేషన్లకు దాఖలు చేశారు.

## తెల్కపల్లి, తాండూరు మండలాల్లో ముగ్గురు సర్పంచ్‌లు ఏకగ్రీవం








**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** తెల్కపల్లి మండలం రాంరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కర్నాటి యాదవ్ రెడ్డి నీ గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదే మండలం లోని తాళ్ళపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పులిపాటి శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడూరు మండలంలోని ఏటీదర్ పల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ను పెద్దింటి కవితను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## గద్వాల ఎస్టీ హాస్టల్‌లో సీడబ్ల్యూసీ తనిఖీ - విద్యార్థుల ఆరోగ్య భద్రతపై దృష్టి



**గద్వాల సూర్య న్యూస్:** గద్వాలలోని ఎస్టీ హాస్టల్‌ను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ సహదేవుడు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో సమగ్ర తనిఖీ సందర్శనలో భాగంగా ఛైర్‌పర్సన్ హాస్టల్‌లోని మౌలిక వసతులు, ఆహారపు మెనూ, భోజనం నాణ్యత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి హాస్టల్ వార్డెన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఫుడ్ పాయిజనింగ్‌కు గురైన విద్యార్థులను వారు వ్యక్తిగతంగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం, ఛైర్‌పర్సన్ వంటగది, స్టోర్‌రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో సద్భావంగా మాట్లాడి, వారి దినచర్య గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని ప్రత్యక్షంగా పరీక్షించడానికి, ఆయన పిల్లలతో కలిసి టిఫిన్ చేశారు. అధికారులకు సూచనలు ఈ సందర్భంగా, సి డబ్ల్యూ సి ఛైర్‌పర్సన్ సహదేవుడు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం, భద్రత, పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టల్‌లో ఎల్లప్పుడూ పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు గట్టిగా సూచించారు. ?ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, హాస్టల్ వార్డెన్ పవన్ కుమారు, మరియు హెల్త్ వర్కర్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఈ రోజు నుంచి అందరం ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయనీ వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. మన సమాజం మరింత సమగ్రతతో, అభివృద్ధి దిశగా సాగాలంటే దివ్యాంగులను ప్రోత్సహించడం, వారి కోసం సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. దివ్యాంగులు దైవంతో సమానం అని, వారు విభిన్న ప్రతిభా పాటవాలు కలిగిన వారని అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు. దివ్యాంగుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, అర్హులైన దివ్యా%శీ%గులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటివరకు చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. డిఆర్‌డిఓ మొగులప్ప మాట్లాడుతూ.. దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉండరాదని, సమాజం కూడా వారికి తోడుగా, వారి ఎదుగుదలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. డిఆర్‌డిఏ ద్వారా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతు%శీ%దని, తద్వారా దివ్యాంగులు ఐక్యతతో వారి సమస్యలపైన చర్చించుకునే వీలుండడంతో పాటు, ఎవరిపైనా ఆధార పడకుండా ఈ సంఘాల ద్వారా దివ్యాంగులు అంతా కలిసికట్టుగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం డి ఆర్ డి ఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఇటీవల జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీద మెడల్స్, బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సిడిపిఓ జయ, డి ఆర్ డి ఏ, డిపిఎం, ఏ పి డి లు, ఎఫ్ ఆర్ వో సాయి, డీసీపీఓ కరిష్మా, టి డబ్ల్యు ఓ సిబ్బంది భారతి, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ గౌడ్, నాయకులు అజీజ్ ఖాన్, కాశప్ప, రాధా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను చిన్న చూపు చూడవద్దు

### - నిరుత్సాహ పడకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి - మండల విద్యాధికారి పి. మురళీకృష్ణ



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** దివ్యాంగుల విద్యార్థులను చిన్న చూపు చూడడం తగదని మండల విద్యాధికారి పి మురళీకృష్ణఅన్నారు బుధవారం మండలకేంద్రంలో “అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం” పురస్కరించుకొని ఎం.పీ.పీ.ఎస్ బాయ్స్ సి.సి.కుంట పాఠశాలలో దివ్యాంగుల విద్యార్థులకు ఆటలు పోటీ నిర్వహించి మధ్యాహ్నం నుండి సమావేశం నిర్వహించడం జరిగినది .ఈ సమావేశానికి పాఠశాల హెచ్ఎం శిరీష అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పి మురళీ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులు నిరుత్సాహ పడకుండా ఉన్నత శిఖరాలను అధిరోదించాలని తమలో ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు దివ్యాంగుల విద్యార్థులు నిరుత్సాహ పడకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తమలో ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని చెప్పడం జరిగిందన్నారు స్పెషల్ ఎడ్యుకేటర్ పి. తిరుపతయ్య మాట్లాడుతూ దివ్యాంగులు ఎందరో శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయడం జరిగినది. కాబట్టి మీరు కూడా మీలో ఆత్మ విశ్వాసం పెంచుకొని ఆ స్థాయికి ఎదగాలన్నారు చివరిగా దివ్యాంగులవిద్యార్థులకు నిర్వహించిన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఎంఈఓ టి మురళీకృష్ణ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఆర్ పి టీచర్ ప్రసన్న కుమారి సిఆర్పీలు ప్రవీణ్ కుమార్ విజయసింహ పాల్గొన్నారు

## నామినేషన్లు వేసిన అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు

### - గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్




**గద్వాల్ సూర్య న్యూస్ :** గద్వాల నియోజకవర్గ పరిధిలో మొదటి విడత సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియలో గద్వాల ధరూర్, కేటి దొడ్డి, గట్టు నవంబర్ 29తేదిన ముగియగా రెండో విడతలో మల్దకల్ మండలం నిన్నటితో నామినేషన్ల పర్వం ముగిసింది కాగా గద్వాల సర్కిల్ పరిధిలో అయిదు మండలాల్లో కలిపి 132 పంచాయతీలకు గాను సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లు నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా గద్వాల సర్కిల్ ఇనస్పెక్టర్ టంగుటూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ గద్వాల సర్కిల్ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నాదున ఎవరైన సరే ఎన్నికల నియమావళిని అనుసరించాలని ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులను ఎవరైన ప్రలోభాలకు గురిచేసిన, నామినేషన్ల వెనుకకు తీసుకోవాలని భయపెట్టిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఎన్నికలు జరిగే ఆయా గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వేచ్ఛ వాతావరణంలో ఓట్లు వేయడానికి అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లు సహకరించాలని కోరుతూ గద్వాల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలను జరిగే విధంగా అందరూ సహకరించాలని తెలుపుతూ మీ గ్రామాల్లో ఎవరైన ప్రలోభాలు భయాందోళనలు ఇబ్బందులు గరిచేసిన మీ మండలాల ఎస్ఐ ల నెంబర్లకు తెలపాలని తెలుపుతూ గద్వాల పోలీసులు మీకు ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటారని గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## అభ్యర్థులను ప్రలోభపెడితే చట్టపరమైన చర్యలు తప్పవు: అయిజ ఎస్ఐ శ్రీనివాసరావు



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మండల పరిధిలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలవుతున్న నేపథ్యంలో, నామినేషన్లు వేసిన అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసినా, లేదా బెదిరించినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అయిజ ఎస్ఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం నాటితో మండల పరిధిలోని 28 పంచాయతీలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల పర్వం ముగిసిన సందర్భంగా, ఎస్ఐ శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.మండల పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను ఎవరైనా సరే ప్రలోభాలకు గురిచేసినా, లేదా నామినేషన్లు ఉపసంహరించుకోవాలని భయపెట్టినా, అట్టి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకో వడానికి అభ్యర్థులు, వార్డు సభ్యులు అందరూ సహకరించాలని కోరారు.మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. మీ గ్రామాల్లో ఎవరైనా ప్రలోభాలు, భయాందోళనలు సృష్టిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. అయిజ పోలీసులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఎస్ఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## దివాంగులకు ఆటల పోటీలు : బహుమతులు ప్రధానం



**సూర్య ఉండవెల్లిన్యూస్:** ప్రపంచదివాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారము మండల పరిధిలోని వెంకటరమణ కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని దివాంగుల విద్యార్థులకు రన్నింగ్ ఆటలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థీనీలకు బహుమతులు ప్రధానం చేసినట్లు వాడు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హేమలత. ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు మునిస్వామి. ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో వైకల్యాన్ని జయించాలి



**కోస్గి సూర్యన్యూస్:** ఆత్మవిశ్వాసం ఉంటే వైకల్యాన్ని కూడా జయించవచ్చని మండల విద్యాశాఖాధికారి శంకర్ నాయక్ అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోస్గి భవిత కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యకమనికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.వైకల్యం అనేది శరీరానికి తప్ప మేధస్సు కాదని,ఎంతోమంది వైకల్యం కలిగి ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో అద్భుత విజయాలు సాధించారని గుర్తు చేశారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు వైకల్యం కలిగిన పిల్లలను ప్రోత్సహించి వారు కూడా సాదారణ పిల్లలవలే చదువుకునేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రానికి వచ్చే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రవాణా అలవెన్స్, సాధారణ పాఠశాలకు వచ్చే వైకల్యం కలిగిన బాలికలకు ఉపకార వేతనాలు, ఇతరుల సహాయంతో బడికి వచ్చే వారికి ఎస్కార్ట్ అలవెన్స్, కంటిచూపు తక్కువగా ఉన్న విద్యార్థులకు రీడర్ అలవెన్స్ ఇచ్చి వారు కూడా చదువుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. పూర్తిగా బడికి రాలేని వారికి ఇంటివద్దనే విద్య అందిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచితంగా ఉపకారణాలను అందిస్తూ వారిని రోజు వారి కార్యక్రమాలు చేసుకునేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, మరియు వారి తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో కోస్గి మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఉపాధ్యాయులు నిరంజన్, జయమ్మ, నరేష్, నవిత, నవీన్ కుమార్, బాల్‌రాజ్, పద్మావతి, పాఠశాల. హెచ్.ఎం.విష్ణుచారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



**కృష్ణ సూర్యన్యూస్:** దివ్యాంగ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఎంఈఓ నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపా ధ్యాయుల ఆధ్వర్యంలో దివ్యాంగుల విద్యార్థులకు వివిధ రకాల ఆట పోటీలు నిర్వహించారు. ఆనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటూ ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలన్ని అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడేబల్లూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రామకృష్ణ, ఉపాధ్యాయు బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి నామినేషన్



**కృష్ణ సూర్యన్యూస్:** మండలంలో కుసుమూర్తి గ్రామపంచాయతీలో బిజేపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా శంకర్ లింగయ్య శెట్టి బుధవారం క్లస్టర్ పరిధిలోని కృష్ణ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడతానని తమను మెజారిటీతో సర్పంచ్‌గా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, ప్రధాన కార్యదర్శి సచిన్ బట్, డికె కిష్టప్ప,మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ




**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ శిక్షణను అధికారులు వినియోగించుకుని, పోస్టల్ బ్యాలెట్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారుల పోస్టల్ బ్యాలెట్ వినియోగం, లెక్కింపు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ

### - రికార్డుల పరిశీలన, మొబైల్ టిబి స్కానింగ్ కార్యక్రమంపై సమీక్ష



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) డీఎంహెచ్ఓ బుధవారం తనిఖీ చేశారు. ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న సేవల నాణ్యత, రికార్డుల నిర్వహణ, రోజువారీ పనితీరును పరిశీలించారు. పీహెచ్‌సీలోని విభాగాలను వరుసగా సందర్శించి, వైద్యులు స్టాఫ్ నర్సులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అమలులో ఉన్న మొబైల్ టిబి స్కానింగ్ కార్యక్రమం పై ఆయన ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షయవ్యాధి కేసులను వేగంగా గుర్తించి చికిత్స అందించే విధానంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్ వాహనం, పరికరాల పనితీరు, నమోదైన కేసులకు అందిస్తున్న చికిత్స విధానంపై రికార్డులను శ్రమపూర్వకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనే ప్రాధాన్యం. మొబైల్ టిబి స్కానింగ్ ద్వారా కేసుల్ని త్వరగా గుర్తించడం ఎంతో ముఖ్యము. ప్రతి కేసును సమగ్రంగా ఫాలోఅప్ చేయాలి" అని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. రోగుల అభిప్రాయాలు తెలుసుకుని సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచనలు అందించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

---

# హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఖబర్దార్

**- నామాజీ ,సత్య యాదవ్ హెచ్చరిక**

**- పేటలో సిఎం రేవంత్ దిష్టి బొమ్మ దహనం**

**- కాలుతున్న దిష్టి బొమ్మను తొలగించిన పోలీసులు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే ఖబర్దార్ అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ ఘాటుగా హెచ్చరించారు .ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హిందూ దేవుళ్ళను అవమానకర రీతిలో మాట్లాడి హిందువుల మనోభావాలు దెబ్బతియడాన్ని నిరసిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం సి ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిజెపి కార్యకర్తలు దహనం చేశారు. ఈ సందర్బంగా నాగురావు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎంఐఎం సహవాసంతో వారి మెప్పుకోసం హిందువులను హిందూదేవుళ్ళను అవమానిస్తున్నారని దానిని తీవ్రంగా ఖండించారు ఏక హిందువు అయి ఉండీ ఓట్లకోసం అవమానిస్తే హిందూ సమాజం ఉరుకొదని ఖబర్థార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ అన్న రేవంత్ రెడ్డి అసలు రంగు ను హిందువులు గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా హిందువులు అంతా జాగృతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన హిందువులు అదే ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని కోరారు. పోలీసులు రాక ముందే దిష్టి బొమ్మకు దిష్టి బొమ్మను తగుల బెట్టారు. పోలీసులు అడ్డుకుని తొలగించి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్య యాదవ్,సిద్ది వెంకట్ రాములు, నందు నామాజీ,మిర్చి వెంకటయ్య,సత్య రఘు పాల్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ యాదవ్, వెంకటయ్య, శ్రీనివాస్, మణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ ఆహ్వాన సంఘం ఏర్పాటు




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బుధవారం పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత యూనివర్సిటీ అధ్యక్షులు బత్తిని రాము వహించి సమావేశాన్ని ప్రారంభించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ జనవరిలో పాలమూరు యూనివర్సిటీ కేంద్రంగా నిర్వహించబోతున్నట్లు ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ఈ దేశంలో విద్యా వ్యవస్థ కాపాడడం కోసం యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని జనవరిలో జరగబోయే రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .కార్యక్రమానికి న్యాయవాది బేక్కం జనార్ధన్ ,రిషి కళాశాల కరస్పాండెంట్ వెంకటయ్య ,వాగ్దేవి జూనియర్ కళాశాలల కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్, శ్రీనాథ్ పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీల సరైన సదుపాయాలు లేక విద్యార్థులు సతమతమవుతున్నారని అదేవిధంగా ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీ కన్వెన్షన్ విద్యార్థులు మేధావులు ప్రజాతంత్ర వాదులు విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నందు కమిటీ సభ్యులు నవ్య యూనివర్సిటీ నాయకులు సాయి విదులత తదితరులు పాల్గొన్నారు.

---

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** సీ సమాజ్ చాయ్ పే చర్చలో మోడల శ్రీనివాస్ సాగర్ బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ లో విద్యార్థులు, బీసీ కులసంఘ నాయకులతో కలిసి చాయ్ పే చర్చ కార్యక్రమం బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ బుధవారం నిర్వహించారు. శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ,42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి బీసీలకు న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్ల కాకుండా 17 శాతంతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే ఎక్కువ స్థానాలు బీసీలు గెలవాలని కోరారు. జనరల్ స్థానాల్లో నిలబడిన బీసీలను గెలిపించుకునేందుకు పార్టీలకతీతంగా అందరం కలిసికట్టుగా పనిచేసి మన ఓట్లు మనకే వేసుకోవాలన్నారు. ఈడబ్ల్యూఎస్ 10 శాతం పేరుతో బీసీ, ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడుతూ ,ఎవరైనా అగ్రవర్ణ నాయకులు ధర్నాలు, నిరసనలు, దీక్షలు, బంద్ లు చేయకున్నా అగ్రవర్ణ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి కనుక ఈడబ్ల్యూఎస్ అమలు చేసి ఉన్నదానికన్నా ఎక్కువ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారన్నారు. బీసీలకు న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్లు దక్కేంతవరకు పోరాటాలు ఒక్కటే మార్గమని, రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఓట్లు మనకే వేసుకొని మన బీసీలను అత్యధికంగా సర్పంచులుగా,ఉప సర్పంచులుగా , వార్డ్ మెంబర్లుగా గెలిపించుకొని ప్రభుత్వాలకు మన బలం ఏంటో చూపెట్టాలని శ్రీనివాస్ సాగర్ కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప, జేఏసీ నాయకుడు సారంగి లక్ష్మి కాంత్, బీసీ సమాజ్ మహబూబ్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేశ్,జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



నారాయణ పేటటౌన్ సూర్యన్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, సాధారణ పరిశీలకురాలు (ఎన్నికలు) సీతా లక్ష్మీ సమక్షంలో బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కోమండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 67 గ్రామ పంచాయతీల సర్పంచ్, 572 వార్డుల స్థానాలకు, 572 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండ మైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డీపీఆర్ఓ రషీద్ పాల్గొన్నారు.

## గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించడం అభినందనీయం

### - విద్యార్థి అఫీఫా కౌసర్‌కు ఘన సన్మానం



మహబూబ్నగర్ సూర్య ప్రతినిధి : ఇటీవలే జడ్చర్ల పట్టణంలో జరిగిన కరాటే చాలెంజర్ చాంపియన్ షిప్‌లో అఫీఫాకౌసర్ గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించడం అభినందనీయమని ఎంఐఎం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాదీ అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్లోబల్ స్టార్స్ హైస్కూల్లో 5వ తరగతి చదువుతున్న అఫీషా కౌసర్ కటాస్ వైట్ బెల్ట్‌లో గ్రాండ్ చాంపియన్షిప్ సాధించిన సందర్భంగా పాఠశాలలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ హాదీ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, ఆత్మ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతోముఖ్యమని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ మౌలానా మహ్మద్ నయీమ్ కౌసర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి కరాటేలో గ్రాండ్ చాంపియన్షిప్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభచాటాలని ఆకాంక్షించారు. విద్యార్థికి కరాటే శిక్షణ అందజేస్తున్న కింగ్ ఫోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీని అభినందించారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ రషాది, కరాటే మాస్టర్ జహంగీర్ పాష ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



ఆత్మకూరు /మేజర్ న్యూస్: ఆత్మకూరు పట్టణంలో బుధవారం గాంధీ చౌక్ నందు పట్టణ శ్రీ షిరిడి సాయి వర్తక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిట శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణం మీదుగా జూరాల గ్రామం నుండి గద్వాల కొత్తపల్లి గ్రామం వరకు కృష్ణా నదిపై హైవే బ్రిడ్జ్ నిర్మాణం ఏర్పాటు చేయడం అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. దీనివల్ల ఆత్మకూరు పట్టణం అభివృద్ధి చెందే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు యాదగిరి శెట్టి, షాకీర్, కిషోర్ కుమార్, వినయ్ కుమార్, వినయ్, ఈ రాజశేఖర్ సూరంపల్లి నరేష్, శేఖర్, సాయి రాఘవ ,సుధాకర్ పాల్గొన్నారు.

## ఆముదాల కుంట తండా ఏకగ్రీవ

గోపాలపేట సూర్య: గోపాలపేట మండలం బుద్దారం గ్రామ శివారు ఆముదాల కుంట తాండ సర్పంచిగా మూడవ కవితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదే విధంగా వార్డులు ఆరు ఏకగ్రీవమైనట్లు తెలిపారు అయితే బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఏకగ్రీవమైనట్లు తెలిపారు

## తుగ్లక్ ముఖ్యమంత్రి హిందువులకు బహిరంగంగ క్షమాపణ చెప్పాలి



గద్వాల సూర్యన్యూస్: రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ సూచన మేరకు బిజెపి జిల్లా యువ నాయకురాలు డీకే.స్నిగ్ధ రెడ్డి ఆదేనుసారం యువ మోర్చా మరియు మహిళ మోర్చా సమత మధు గౌడ్ ఆధ్వర్యంలో హిందూ దేవతలను కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా గద్వాల పట్టణంలోని వైయస్సార్ చౌక్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాట్లాడే తీరు చూస్తుంటే ముస్లిం అంటే కాంగ్రెస్- కాంగ్రెస్ అంటే ముస్లిం అనే భావన కలుగుతుందని అన్నారు. సీఎం పదవి ఊడిపోతుందని రాహుల్ గాంధీ మెప్పుకోసం హిందూ దేవుళ్లను అవమాన పరుస్తున్నారని అన్నారు. హిందూ దేవుళ్లను కించపరిస్తే భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. హిందువులకి 3 కోట్ల మంది దేవతలు ఉన్నారా అని మాట్లాడుతూ బ్రహ్మచారులకి హనుమంతుడని, ఇద్దరు భార్యలు ఉన్నోళ్లకు ఇంకో దేవుడని, మందు తాగేటోల్లకు ఒకదేవుడు, ఎల్లమ్మ,పోచమ్మ మైసమ్మలకు కోడిపుంజు నీయాలి అని కించపరిచినందుకుగాను తెలంగాణ ప్రజలు అసలు నువ్వు హిందువేనా లేక నువ్వెందులోకైనా మారిపోయావు అని తెలంగాణ ప్రజలు విస్తుపోతున్నారు. ఇంకోసారి హిందూ దేవతల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖబర్దార్ హిందూ సమాజం చూస్తూ ఊరుకోదు గతంలో ఒకదరు హిందుగాలు, బొందుగాళ్ళు, అన్నందుకు బొంద పెట్టారు. నీవు కూడా నీ ప్రభుత్వాన్ని కూడా అదే గతి పడుతుంది అని చెప్పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,బిజెపి సీనియర్ నాయకులు కన్వీనర్ చిత్తారి కిరణ్,నరసింహ శెట్టి ,బిజెవైఎం నాయకులు గాంజ సాయి,ఢిల్లీ వాలా క్రిష్ణ, మోహన్ రెడ్డి, సతీష్ ఏబీవీపీ డబ్బేలేటి నరసింహ, రామకృష్ణ ప్రదీప్ ,సద్దల్లోని పల్లి నరసింహులు, శంకర్, మహిళ మోర్చా నాయకులు శోభా రాణి ,భారతి తదితరులు ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని భర్తరఫ్ చేయాలి

- బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్త కిడ్నాప్ కు మంత్రి బాధ్యత వహించాలి
- బీసీలకు నమ్మక ద్రోహం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- పార్టీ పరంగా 42% శాతం రిజర్వేషన్ బూటకపు హామీ మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నాటి నుండి నేటి వరకు బీసీలను రాజకీయంగా అణిచివేసిన కాంగ్రెస్ పార్టీ
- ప్రజా ధారణ కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతోనే ఏకగ్రీవలకు ప్రోత్సాహం
- బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ రాములు యాదవ్



కొత్తకోట రూరల్ సూర్య: నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ బీసీ మహిళ అభ్యర్థి భర్త ను కిడ్నాప్ చేసి చిత్ర హింసలకు గురి చేసిన వారినిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గౌనికాడి రాములు యాదవ్ ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు రాములు యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఎల్లమ్మ గూడెం గ్రామం బీసీ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు ఎన్నికల అధికారులు. దీంతో ఆ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు మరో సర్పంచ్ అభ్యర్థి భర్త ప్లాన్ చేయగా ప్రణాళిక అమలులో భాగంగా మామిడి నాగమ్మ అనే మహిళను ఎన్నికల పోటీ నుంచి తప్పించే ప్రయత్నంలో.. ఆమె భర్త మామిడి యాదగిరి ని కిడ్నాప్ చేసారన్నారు కిడ్నాపర్లు యాదగిరికి మూత్రం తాగించి, చిత్రహింసలు పెట్టి చివరకు పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో యాదగిరి భార్య నామినేషన్ వేయడంతో కిడ్నాపర్లు అతన్ని వదిలి పెట్టారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరగకుండా ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ సర్పంచ్ అభ్యర్థులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎన్నికలు సజావుగా జరగకుండా అడ్డుపడుతున్న వారిపై ఎన్నికల కమిషన్ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లమ్మ గూడెం సర్పంచ్ అభ్యర్థి భర్త యాదగిరి కిడ్నాప్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రోత్బలంతోనే జరిగింది అని ఆరోపించారు. దీనికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ లపై నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలలో చిత్తుగా ఓడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న గౌడ్ కొత్త గంగాధర్ ముదిరాజ్ హోటల్ కురుమూర్తి విజయ్ శివ శంకర్ ముంత రవి జనార్దన్ గౌడ్ జంగాల విజయ్ వెంకటరమణ నసీర్ వడ్డే రామకృష్ణ పాలెం గోపాల్ వెంకటేష్ సాగర్,షకీల్ ఉల్లే కానీ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పై అవగహన అవసరం

### - వైకల్యం అనేది శరీరానికే గానీ మనసుకు కాదు

### - జూనియర్ సివిల్ జడ్జి అవినాష్



నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్: చట్టాలపై అవగాహన అవసరం అని వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకి కాదని,పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ అన్నారు. జాతీయ న్యాయ సేవ సంస్థ ఆదేశాలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంపై "రౌనల్డో మానశిక దివ్యంగు ల ప్రత్యేక పాఠశాల" ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సును అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారు శ్రీ.కే.అవినాష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తి మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించబడుతుంది. మన సమాజంలో దివ్యాంగులకు ఎదురయ్యే సవాళ్లను, వైకల్యాలను మనం అర్థం చేసుకోని వారిని ప్రోత్సహించలి. వైకల్యాము అనేది శారీరక, మానసిక, అభిజ్ఞా, లేదా ఇంద్రియ సంబంధితమైనవి కావచ్చు. అయితే, వైకల్యాలని వారి జీవితాలకు, సామర్థ్యాలకు పరిమితం చేయకూడదు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుంది, వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడం, వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరు సమాజ అభివృద్ధిలో భాగం అని తెలిపారు. ప్రతీఒక్కరూ మూడు నెలలకు ఒకసారి తమ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని, నాటు వైద్యం వద్దు ప్రభుత్వ వైద్యం ముద్దు, అని తెలిపారు. వైకల్యం అడ్డుకోని సామర్థ్యాలపై దృష్టి పెట్టండి మరియు అది జోక్యం చేసుకునే విషయాలపై దృష్టి పెట్టవద్దు. శారీరకంగా వికలాంగుడిగా ఉండండి, ఆత్మలో కాదు మానకున్న గొప్ప బలహీనత వదులుకోవడంలో ఉంది. విజయం సాధించడానికి ఖచ్చితమైన మార్గం ఎల్లప్పుడూ ప్రయత్నించాలి అని తెలిపారు. వికలాంగుల పట్ల గౌరవం, సానుభూతి మరియు అవగాహనతో వ్యవహరించాలి, వికలాంగులను ప్రోత్సహించేందుకు మనందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. వికలాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి వారి జీవితాలను మెరుగుపరచాలి. వికలాంగులందరినీ సమాజంలో సమానంగా చూడాలి. వారిని ప్రోత్సహిద్దాం. వారికి అండగా ఉండాలి అని తెలిపారు. జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులని జడ్జిగారు అభినంచించారు. 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయని పొందవచ్చు అని తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు లీగల్ ఎయిడ్ కౌన్సెల్ కే.లక్ష్మీపతి గౌడ్, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ డాక్టర్.బి.వెంకటయ్య ప్రిన్సిపాల్ నాగ లక్ష్మి,, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ డి.నర్సిములు , ఆంజనేయులు, పారాలీగల్ వాలంటీర్లు, విద్యార్థులు, మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలి : మంత్రి వాకిటి



**మక్తల్ సూర్య న్యూస్** రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ పోటీలలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సూచించారు. బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగే యస్ జియఫ్ రాష్ట్రస్థాయి క్రీడలకు తరలి వెళ్ళారు. అంతకు ముందు అండర్ – 14 క్రికెటర్లు మక్తల్ పట్టణ కేంద్రంలోని మంత్రి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మీకు అవసరమైన సదుపాయాలు అన్ని నేను కల్పిస్తానని రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనబరచాలని తెలిపారు. క్రికెటర్లకు ఆల్‌దిబెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, క్రీడా దుస్తువుల దాత లక్ష్మీనారాయణ, టీం మేనేజర్ విష్ణువర్ధన్, కోచ్ వలియోద్దీన్ పాల్గొన్నారు.

## విజయవంతమైన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

### - విద్యార్థులు సోషల్ పై పట్టు సాధించాలి -సీఎంఓ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్ :** సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్నగర్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో 6,7 తరగతుల విద్యార్థులకు బుధవారం సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పరీక్షలో ఏడవ తరగతి విభాగంలో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ఆదిరాల జడ్చర్ల మండలం, ద్వితీయ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపల్లి విద్యార్థులు నిలిచారు. ఆరవ తరగతి విభాగంలో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండీడు బాలుర, ద్వితీయ స్థానంలో నంచర్ల బాలుర ఉన్నత పాఠశాల నిలిచారు. సీఎంఓసుధాకర్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సాంఘిక శాస్త్ర పోరం జిల్లాఅధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు రతంగపాణి రెడ్డి ఉపాధ్యాయులు వెంకటయ్య, హీరాలాల్, బాలవర్ధన్ రెడ్డి శ్రీకాంత్, శ్రీనివాసులు, సుజాత, స్వప్న లత, యాదేశ్వరి పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ



**గద్వాల సూర్యన్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వివిధ మండలాల నుండి వికలాంగుల సోదర సోదరీ మణులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పాత బస్టాండు గాంధీ చౌక్, రాజీవ్ మార్గ్,కొత్త బస్టాండు, కృష్ణవేణి చౌరస్తామీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సంద ర్భంగా అధ్యక్షుడు చంటి బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు వికలాంగుల పట్ల చట్టసభలో అన్ని అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు విద్యా వైద్యం నీరుద్యోగిత జీవనోపాధి ప్రభుత్వ పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు ప్రపంచంలో 193 దేశాలు వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3 ను ప్రతి దేశం కూడా జరుపుకుంటున్నారని ఆయన తెలియపరిచారు. వికలాంగులు అనేవారు సమాజంలో తక్కువ ఏం కాదని అలాగే సకలాంగులతో వికలాంగులు ఛాలెంజ్ చేస్తూ అన్ని రంగాలలో వికలాంగులు రాణిస్తున్నారు అని గుర్తు చేశారు. అలాగే వికలాంగులు అనేవారు సమాజంలో ఆత్మవిశ్వాసంతో పట్టుదల శక్తి సామర్థ్యాలతో సొంతంగా తమ పనులు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వికలాంగుల సోదర సోదరీమనులు అందరూ పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు.

## ఊరు ఒకటిగా ఉండాలి, వర్గాలు కాదు... సేవ చేసే నాయకుడే గెలవాలి

- మాటలు చెప్పేవారు కాదు.. పనులు చేసే అభ్యర్థి
- మూడు సెంటర్లకు చీలిపోయిన నాగరాల
- 100 ఓట్ల కోసం 'అంతర్గత బరి' వేడెక్కుతోంది
- ఒకటిగా ఉన్న ఊరు మూడు ముక్కలైప్రజలు ముప్పు తిప్పలు
- విభేదాల్లేని అభ్యర్థే కావాలి నాగరాల ప్రజల ఆలోచన



**శ్రీరంగాపురం, సూర్యన్యూస్:** శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామం ఇప్పటికి మూడు వేర్వేరు సెంటర్లుగా చీలిపోయి అంతర్గత స్నేహ బంధాల విభేదాల మయం అయిన ఊరు. దాదాపు 8 కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన మూడు సెంటర్లు, మూడు గుంపులు, మూడు జెండాలు. ఒకే ఊరు కానీ మూడు వైపులా లాగుబోతుతో ప్రజలు వీసిగిపోతున్న రోజులు. ఒక్కోసారి బయటివాళ్లు చూసినా "అయ్యో పాపం అనిపించే పరిస్థితి. అంతర్గతంగా ఒక పార్టీ, బయటికొస్తే మరో పార్టీ అంటూ రెండు నౌకల్లో కాలు పెట్టిన నాయకుల కుతంత్రాలు, వర్గపోరులు రోజురోజుకూ స్థానిక ఎన్నికల మధ్యలో పెరుగుతున్నాయి. వీరన్న, రామన్న, వీరన్న గుంపుల లాక్కోలాక్కోలో అసలు సమస్య ప్రజలదే అయిపోయింది. ఒకరిని పైకి లాగడానికి ఇంకొకరు దిగదుడుపుగా నెట్టే రాజకీయాలుప్రజలు మాత్రం ఇళ్లకే పరిమితమై నిశ్శబ్దంగా చూస్తున్నారు. 2000 జనాభా%ా% కానీ ఓట్లన్నీ చెదిరి చిట్లి విస్తరించిన గ్రామం నాగరాలలో దాదాపు 2000 మంది ఉన్నా, వార్డులకై ఓట్ల విభజన పూర్తిగా అసమానంగా మారింది. ఒక వార్డులో 195 ఓట్లు ఉంటే, ఇంకొకదిట 159 మాత్రమే. ఎక్కడో 300 ఉండాల్సిన చోట 160%–%190 పరిధిలో నిలిచిపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. వార్డు వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి: 1వ వార్డు %–% 195 ఓట్లు (పురుషులు: 97, స్త్రీలు: 98), 2వ వార్డు %–% 194 ఓట్లు (పురుషులు: 98, స్త్రీలు: 96), 3వ వార్డు %–% 191 ఓట్లు (పురుషులు: 85, స్త్రీలు: 106),4వ వార్డు %–% 190 ఓట్లు ( పురుషులు :89, స్త్రీలు: 101), 5వ వార్డు %–% 188 ఓట్లు (పురుషులు: 88, స్త్రీలు: 100), 6వ వార్డు %–% 162 ఓట్లు (పురుషులు: 76, స్త్రీలు: 86), 7వ వార్డు %–% 172 ఓట్లు (పురుషులు: 82, స్త్రీలు: 90),8వ వార్డు %–% 159 ఓట్లు (పురుషులు: 72, స్త్రీలు: 87),9వ వార్డు %–% 238 ఓట్లు (పురుషులు: 115, స్త్రీలు: 123),10వ వార్డు %–% 238 ఓట్లు (పురుషులు: 117, స్త్రీలు: 121), ఈ ఊరు లో ఒక్క చూపులోనే స్త్రీ ఓటర్లు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో స్త్రీల ఓటు ఎవరికి పడుతుందో?" అన్న ఆందోళనతో అభ్యర్థులు లోలోపల తంటాలు పడుతున్నారు. మూడుగా కాక, ఒకటిగా ఆలోచించే నాయకుడు కావాల నాగరాల ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంగా జరిగిన విభజన, వర్గపోరు, రాజకీయ ప్రతిష్టంభనలు నాగరాల ప్రజలను విసిగేశాయి. ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి లేకపోవడంతో పలువురు వలస వెళ్లాల్సి వచ్చింది. గ్రామ సమస్యలు పక్కనపెట్టి ఎవరు గెలవాలో ఎవరు పడవేయాలో అన్న లెక్కల్లోనే అభ్యర్థులు బిజీగా ఉన్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఎన్నికల వాతావరణం దగ్గరపడుతున్న కొద్దీ, అంతర్గత విషయాలు బయటకు లాగి ఓట్లు అడిగే నాయకులు, బయటకు నవ్వులు లోపల కుట్రలు ప్రజలకు చికాకులకే కారణమయ్యాయి. నిన్న నామినేషన్లకు కొందరు ఎగబడారు ముకుందరు ఆలోచిస్తున్నా అభ్యర్థులు. సర్పంచ్ ఉపసర్పంచ్ ఎవరు అయినా మూడుగా చీలిన ఊరిని ఒకటిగా జత చేయాలని ప్రజల డిమాండ్. వార్డు నెంబర్ ఎవరైతే కావాలి వారు అలాగె గెలుచుకోవచ్చు%ా% కానీ గ్రామమంతా ఒకటిగా ఉండేలా పనిచేసేవారే ముందుకు రావాలి" అని పెద్దలు స్పష్టం చేస్తున్నారు. ప్రజల మాటలలో రిజర్వాయర్ తో ముక్కలైంది. అయినా ఊరు ఒకటిగా ఉండాలి. వర్గాలు కాదు%ా% సేవ చేసే నాయకుడే గెలవాలినీ నాగరాల ప్రజలు ఇప్పుడు చూస్తున్నది, వట్టి మాటలు చెప్పేవారు కాదు, పనులు చేసే అభ్యర్థి కావాలని వ్యక్తం చేశారు.

## పత్తి మొక్కజొన్నలు కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం





**సూర్య ఉండవెల్లిన్యూస్:** అరుగాలంకష్టించి పండించిన పంటను అమ్ముకోవడానికి అవస్థలు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని శ్రీ వరసిద్ధి వినాయక కాటన్ మిల్లు లో అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యంగా వివరించడం వల్ల ఎక్కడ ఏసిన గొంగళి ఎక్కడైనా చందనంగా మారింది. పత్తి అమ్ముకోవడానికి రైతులు బార్లు కట్టిన అధికారులు తేమ శాతము గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వివరించడం వలన వచ్చిన పత్తి వాహనాలు నిరీక్షణతో ఎదురుచూసే పరిస్థితులు ఏర్పడింది. అల్లంపూర్ చౌరస్తా లోని మార్కెట్ యార్డ్ లోని మొక్కజొన్నలు కొనుగోలులో రైతులు నిరీక్షణతో ఎదురుచూస్తున్నారు. తుఫాను ప్రభావం ఉన్నదని మార్కెట్కు తెచ్చిన పంటను కాపాడుకోవడానికి తాటిపారాలు సన్నిషిద్ధం చేసుకున్న అధిక వర్షం పడితే పంట వర్షపాలయ పరిస్థితులు ఏర్పడతాయని రైతులు దిగులు చెందుతున్నారు. అధికారులు కొనుగోలను పన్నుని వేగవంతంగా చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నా పట్టించుకోవడంలేదని రైతు లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మొక్కజొన్నలు తెచ్చుకొని మార్కెట్ యార్డులో వారాలు నిరీక్షణ ఉన్న. ఇంతవరకు ఖాళీ సంచులు గాని అందలేదని రైతులు విమర్శిస్తున్నారు. మార్క్ ఫైడ్ మార్కెటింగ్ శాఖ అధికారులు. పనితీరు మెరుగుపరిచాల్సిన అవసరం ఎంతైనా ఉండదని రైతులు ఉన్నత అధికారులు వేడుకుంటున్నారు. మార్కెట్ నిండా మొక్కజొన్నలు తెచ్చుకొని అమ్ముకోవడానికి ఎదురుచూస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని పెంచి కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేయాలని అధికారులను రైతులు కోరుకుంటున్నారు.

## ఆదాయంలో టాప్.. పనుల్లో ఫ్లాప్ : అయిజ మునిసిపాలిటీపై బీజేపీ ఫైర్



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మునిసిపాలిటీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, ఆదాయ వసూళ్లలో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ, ప్రజల పనుల విషయంలో మాత్రం చివరి స్థానంలో ఉందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు తీవ్రంగా విమర్శించారు. బీజేపీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ రామచంద్రారెడ్డితో పాటు ఇతర నాయకులు మంగళవారం భరత్ నగర్ కాలనీని సందర్శించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భరత్ నగర్ కాలనీలో గత ఆరు నెలలుగా డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం వల్ల అవి మూసుకుపోయి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురికి పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి అంటువ్యాధులు విస్తరిస్తున్నాయని, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం మునిసిపాలిటీ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదాయ వసూళ్లలో అయిజ మునిసిపాలిటీ రెండో స్థానంలో ఉంది. కానీ, పనుల విషయంలో మాత్రం చివరి స్థానంలో ఉండటం దారుణం. ఇంత ఆదాయం వస్తున్నా సమస్యలు పరిష్కరించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పూర్తి వైఫల్యం" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇంచార్జ్ నేతలు ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి, కేవలం రాజకీయ కక్ష సాధింపుకే ప్రాధాన్యత ఇస్తున్నారని రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. "ప్రజలు తమకు ఓటు వేయలేదనే కక్షతో ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్య" అని పేర్కొన్నారు. అలాగే, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదని, అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా విధానంగా మారిందని ఆయన విమర్శించారు. అయిజ మునిసిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజలు సమస్యల పరిష్కారం కోరుతున్నా, అధికారులు బాధ్యతలు తోసిపుచ్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వెంటనే డ్రైనేజీలను శుభ్రం చేయాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ఆరోగ్య విభాగం అత్యవసర చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు తీర్చడంలో విఫలమవుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తున్నాం. ప్రజల కోసం పోరాడటంలో ఎప్పుడూ వెనక్కి తగ్గం అని రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. పట్టణ ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, ఖుషి, టి.నరసింహులు, విటల్, సునందమ్మ, లక్ష్మన్న పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి : ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్:** దివ్యాంగులు ఆత్మ న్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. లింగాల మండలం భవిత విలీన వనరుల కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని, అంగవైకల్యంతో కుమిలిపోవాల్సిన అవసరం లేదని అన్నారు. పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు, దివ్యాంగులు చాలా రంగాల్లో రాణిస్తూ ఉద్యోగాలు పొందుతూ ముందుకు సాగుతున్నారనిగుర్తు చేశారు. దివ్యంగులను తక్కువగా చూడడం సరికాదని చెప్పారు. దివ్యంగులకు పోటీలు నిర్వహించి ప్రోత్సాహకంగా బహుమతులు అందించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాసులు, హరిలాల్, రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక లింగాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా లింగాలలో వేడుకలు నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు అవంచ దేవేందర్, మండల అధ్యక్షుడు, జబ్బార్ జిల్లా సలహాదారులు, చందపాషా, కోశాధికారి, హుసేన్, కృష్ణ, చందు, రాములు, వీరబాబు, లక్ష్మన్, పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో క్షుద్ర పూజలు పోలీసులకు పిర్యాదు చేసిన ఉపాద్యాయులు



**కోస్గి సూర్య న్యూస్:** పాఠశాల ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించిన సంఘటన కోస్గి మండలం మీర్జాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో చోటుచేసుకుంది. బుధవారం ఉదయం పాఠశాలను శుభ్రం చేసేందుకు వచ్చిన అటెండర్ కృష్ణయ్య ఈ విషయం గమనించి ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించారు. గ్రామస్థులు విద్యార్థుల తల్లితండ్రులు అప్పటికే పాఠశాలకు చేరుకొని ఈ సంఘటన పై అరా తీశారు. పాఠశాలలోని10 వ తరగతి గది ముందు ముగ్గు వేసి అందులో నిమ్మకాయలు, మిరుపకాయలు, ఉంచి కుంకుమ పసుపు తో పూజలు నిర్వహించడం తరగతి గది తాళనికి బొట్లు పెట్టడం గ్రామంలో కలకలం రేపింది. మంగళవారం రాత్రి ఈ సంఘటన జరిగినట్లు బావిస్తుండగా ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి పిర్యాదు మేరకు పోలీసులు ఈ విషయం పై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఈ విషయం పై జిల్లా విద్యాధికారికి సమాచారాన్ని అందించానని ప్రధానోపాధ్యాయులు జనార్ధనరెడ్డి తెలిపారు. ఎవరో ఆకాతాయిలు ఇలా చేసి ఉంటారని ఉపాధ్యా యులు విద్యార్థులకు సర్ది చెబుతూ ధైర్యం చెప్పి తరగతులు నిర్వహించేలా చొరవ చూపారు. పిల్లలను భయబ్రాంతులకు గురించేసే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**కోడేరు, సూర్యన్యూస్ :** మండలంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులు, వారి యొక్క తల్లిదండ్రులు ఘనంగా వికలాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆటపాటలు మరియు డ్రాయింగ్ కాంపిటేషన్ లో పాల్గొన్న విద్యార్థులకు మొదటి బహుమతి మరియు రెండో బహుమతి వారికి ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడేరు సీనియర్ ఉపాధ్యాయుడు కృష్ణయ్య, గారు రిసోర్స్ టీచర్స్ చంద్రశేఖర్, రమేష్ మరియు నాగరాజు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



**ఇటిక్యాల సూర్యా న్యూస్:** ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పోలీస్ బెటాలియన్ లో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు బందోబస్తు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సిబ్బంది పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లిలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి
- విద్యార్థులు స్టీఫెన్ హాకింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి
- ఐఈఆర్‌పి గోరంట్ల నిరంజన్



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలంలోని భవిత విలీన వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులు, విద్యార్థినుల ప్రతిభను వెలికితీసేందుకు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలోని భవిత వనరుల విద్యా కేంద్రంలో టీచర్ గోరెంట్ల నిరంజన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను సమాజం ప్రేమతో, మర్యాదతో చూడాలి. వారికి ప్రతి రంగంలో అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఐఈఆర్పీ టీచర్లు దివ్యాంగులకు స్ఫూర్తివంతమైన వ్యక్తుల జీవిత విశేషాలను బోధించి, వారి మనోబలాన్ని పెంపొందించాలని సూచించారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. టీచర్ గోరెంట్ల నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకే ప్రభుత్వం ఐఇఆర్పి టీచర్లను నియమించింది అన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంపాల్, పాఠశాల టీచర్లు సుదర్శన్, సాయిరాం నవీన సిబ్బంది, నైబర్‌వుడ్ టీచర్లు శిరీష, లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు - ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో మైనర్లు వాహనాలు నడుపుతున్న వాహనాలను పట్టుకుని మైనార్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య. ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉంటుందని, చట్టపరంగా ఇది తీవ్రమైన నేరమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, వాహనాలు నడుపుతున్న అనేకమంది మైనర్లను గుర్తించి, వారికి కేసులు నమోదు చేశారు. అలాగే తల్లిదండ్రులపై కూడా మోటార్ వాహనచట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం, రూల్స్ పాటిం చడం తప్పనిసరి అని తెలిపారు. మైనర్ల వాహన నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగు తాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించకపోవడం, చట్టపరమైన కేసులు ఎదుర య్యే అవకాశం ఎక్కువని ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యం లో కౌన్సిలింగ్ నిర్వహించి, రోడ్డు భద్రతా నిబంధనలు, వాహన నడపడంకు సంబంధించిన చట్టాలు, వాటివల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మైనర్ల డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్‌తో చర్యలు కొనసాగుతాయి. రాబోయే రోజుల్లో కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తాం అని ప్రజలు చట్టాలు, భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, వాహనదా రులు, మైనర్లు పాల్గొన్నారు

## పియు హాస్టల్‌కు ఎస్బీఐ వారు చపాతీ మేకర్ అందజేత



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** బుధవారము పాలమూరు విశ్వవిద్యాలయం బాలికల వసతిగృహము మరియు బాలుర వసతి గృహమునందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణేష్ నగర్ బ్రాంచ్ మహబూబ్నగర్ వారి సౌజన్యంతో 10.17 లక్షల విలువ కలిగినటువంటి రెండు చపాతి తయారీ మిషన్ లను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్. శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం పి. రమేష్ బాబు కలిసి ప్రారంభించారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ,విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకోవడానికి కావలసినటువంటి వసతులను పాలమూరు విశ్వవిద్యాలయం నుండి సాధ్యమైనంత వరకు సమకూరుస్తున్నామని అందులో భాగంగా ఈరోజు చపాతీ తయారీ రెండు మిషన్ లను 10.17 లక్షల విలువ కలిగినటువంటివి కొనుగోలు చేసి బాలికల మరియు బాలుర సతి గృహములకు ఇవ్వడం జరిగిందని తెలిపారు . చపాతీ తయారీ మిషన్ లేనందున విద్యార్థులు చపాతీల కొరకు పెద్దపెద్ద లైన్ లో నిలబడి ఇబ్బంది పడేవారని ఇప్పుడు ఈ చపాతి తయారీ మిషన్ ల ద్వారా చాలా తొందరగా కావాల్సినన్ని చపాతీలు తయారు చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. చంద్ర కిరణ్ ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి ,పాలమూరు విశ్వవిద్యాలయం చీఫ్ వార్డెన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్నేమోని కృష్ణయ్య ,ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ. కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఫార్మసీ కాలేజ్ డాక్టర్ సిహెచ్. రవికాంత్, బాలుర వసతి గృహము వార్డెన్స్ డాక్టర్ ఎం వెంకటేష్, ఏ. సుదర్శన్ రెడ్డి, బాలికల వసతి గృహము వార్డెన్స్ డాక్టర్ పి సబిత, డాక్టర్ ఆర్ లక్ష్మి, మరియు బాలికల హాస్టల్ హెడ్ కుక్ సురేష్, బాలుర హాస్టల్ హెడ్ కుక్ భీమ్ రాజ్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఆత్మవిశ్వాసంతో వైకల్యాన్ని జయించాలి

### - జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఆత్మవిశ్వాసం ఉంటే వైకల్యాన్ని కూడా జయించవచ్చని జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మహబూబ్నగర్ అర్బన్ భవిత కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వైకల్యం అనేది శరీరానికి తప్ప మేధస్సు కాదని,ఎంతోమంది వైకల్యం కలిగి ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో అద్భుత విజయాలు సాధించారని గుర్తు చేశారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు వైకల్యం కలిగిన పిల్లలను ప్రోత్సహించి వారు కూడా సాదారణ పిల్లలవలే చదువుకునేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రానికి వచ్చే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, సాధారణ పాఠశాలకు వచ్చే వైకల్యం కలిగిన బాలికలకు గర్ల్స్ స్టైఫండ్, ఇతరుల సహాయం తో బడికి వచ్చే వారికి ఎస్కార్ట్ అలవెన్స్, కంటిచూపు తక్కువగా ఉన్న విద్యార్థులకు రీడర్ అలవెన్స్ ఇచ్చి వారు కూడా చదువుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. పూర్తిగా బడికి రాలేని వారికి ఇంటివద్దనే విద్య అందిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచితంగా ఉపకారణాలను అందిస్తూ వారిని రోజు వారి కార్యక్రమాలు చేసుకునేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, మరియు వారి తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ అర్బన్ మండల విద్యాధికారి లక్ష్మీణ్ సింగ్,ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాసులు,పావని, అశోక్ కుమార్, కృష్ణయ్య ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం..కేసు నమోదు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మహిళా అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని హన్మసానిపల్లిలో చోటు చేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం హన్మసానిపల్లి గ్రామానికి చెందిన చాకలి మమత(25)కు గత పది సంవత్సరాల క్రితం ఇదే గ్రామానికి చెందిన చాకలి గోపాలతో వివాహం జరిగింది.వీరికి ఒక బాబు ఒక పాప సంతానం కలరు.కాగా గత నెల 19వ తేదీన మమత కూలీ పనులకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఇప్పటివరకు తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారిని,బంధువులను అడిగిన మమత ఆచూకీ లభించనందున మమత తమ్ముడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలందిస్తున్నాం

### - ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం





**కల్వకుర్తి సూర్యన్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల్లో 11 నార్మల్ డెలివరీలు, 10 సిజేరియన్ డెలివరీలు అయినట్లు ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం తెలిపారు, డాక్టర్లు, సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందికి డాక్టర్ శివరాం శుభాకాంక్షలు తెలిపారు. మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని డాక్టర్ శివరాం సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు యశోద, పాండురంగ, విజయ్ కుమార్, విష్ణు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు పోటీ చేస్తున్న అభ్యర్థులతో ముఖాముఖి



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల సర్పంచ్ ఎన్నికల కోసం మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు గువ్వల బాలరాజ్ పోటీ చేస్తున్న అభ్యర్థులతో బుధవారం ముఖాముఖి నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ప్రచారం ఎలా చేయాలన్న దానిపై అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు, అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొద్దుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు గోలి రాజు, నోముల చంద్రయ్య గౌడ్, నోముల శంకర్ గౌడ్, పగిడి పాల అనిల్,ఉప్పల పరమేష్, కృష్ణ యాదవ్,మల్లేష్ యాదవ్, ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి, పరమేష్ ప్రసాద్, స్వామి, కంచర్ల అజయ్, భోగరాజు అరుణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన డిసిఆర్‌బిడిఎస్‌పి



**గోపాలపేట సూర్య:** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వనపర్తి డిసిఆర్‌బిడి. ఎస్.పి బాలాజీ నాయక్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మండల పరిధిలోని తాడిపర్తి బుద్దారం చెన్నారం గ్రామాల తనిఖీ చేశారు డిఎస్పి మాట్లాడుతూ ఎన్నికల శాంతి సమన్వయాన్ని భంగపరిచే వారిని ఎలాంటి ఉపశమనం లేదని అక్రమంగా గుంపులు గుంపులుగా ఉండటం ఓటర్ల పై ఒత్తిడి బెదిరింపులు ఈ రూపంలో వచ్చిన వెంటనే అరెస్టులు తప్పు అని హెచ్చరించారు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసే వారిని చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నుంచి పోలీసులు వెనక్కి దగ్గరని ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి కఠినంగా ఆదేశించారని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద 24 గంటల పర్యవేక్షణ కచ్చితంగా కొనసాగించాలని అనుమాన స్పందన కదలికలు కనపడగానే తక్షణం చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశాలు ఉన్నావని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది తదితరులున్నారు

## ఏమి ఒరగ బెట్టారని ఓట్లు అడుగుతున్నారు..?

### - పల్లెలు ప్రగతి చెందుతున్నది కేంద్రం నిధులతోనే

### - జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచాయనీ ప్రజలకు ఏమి ఒరగ బెట్టారాని పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడుగుతున్నారని జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ప్రశ్నించారు.హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు.పల్లెల ప్రగతి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నదని 22నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లెలకు నయాపైసా కేటాయించలేదని విమర్శించారు. చేసింది ఏమీ లేకుండానే ముఖ్యమంత్రి మొదలు మంత్రులు ఎమ్మెల్యేలు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలకే అన్ని రంగాల్లో విఫలం అయిందనిఅన్నారు. ఇంతవరకు ఏఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని ప్రజల వ్యతిరేక త మూట కట్టుకున్నది అని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చేందుకు పచ్చి అబద్దాల వాగ్దానాలతో ప్రజల ను మోసం అధికారంలోకి వచ్చి ప్రజలను చేసిందనీ అన్నారు.ప్రజలు 22 నెలలకే విసిగి పోయారని అన్నారు.దానిని బిజెపి పార్టీ కార్యకర్తలు సొమ్ము చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,పల్లెలకు కేటాయించిన నిధులను ప్రజలకు వివరిస్తూ జిల్లాలో అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకోవాలని పిలుపు నిచ్చారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**పెబ్బేరు సూర్య న్యూస్:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధి లోని బుధవారం వి వికలాంగుల పునరా వాస కేంద్రంలో అంతర్జాతీయ దివ్యా ంగుల దినోత్సవం సందర్భంగా పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ దివ్యాంగులకు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆఫ్రోజ్ మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి తప్ప మనసుకు కాదని ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసం తో ముందుకు వెళ్లాలని సమాజంలో ప్రతి ఒక్కరు దివ్యాంగుల ను గౌరవించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రెటరీ అమేర్, జాయింట్ సెక్రెటరీ మస్తాన్,జి వెంకట రాములు శైలజ చౌడమ్మ శివ శంకర్ ఎంఐఎం పార్టీ నాయకులు హాజీ, మసూమ్, మునీర్, తదితరులు పాల్గొన్నారు

## ర్యాలంపాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పచ్చర్ల వెంకట్రామ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**ధరూర్ సూర్య న్యూస్ :** మండలం పరిధిలోని ర్యాలంపాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా వెంకట్రామ్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వెంకట్రామ్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన ధరూర్ మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్.విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కర్రెప్ప, మహబూబ్ ఆంజనేయులు రఘు రెడ్డి, మాణిక్య రెడ్డి, తిరుమల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మద్దిమడుగు అంజనేయ స్వామిని దర్శించుకున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా బుధవారం అచ్చంపేట మాజీ శాసనసభ్యులు ప్రస్తుత బీజేపీ నాయకుడు గువ్వల బాలరాజు శ్రీ పబ్బతి అంజనేయ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవి ముదిరాజు, ఆనంద్, రామోజీ, గోలి శ్రీను, శంకర్ మాదిగ, మహేందర్, రవి, అంజి, సోషల్ మీడియా ఇంచార్జీ చౌట శివ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు



**గోపాలపేట సూర్య :** ప్రపంచ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో ఉపాధ్యాయుడు ఎస్ కృష్ణ స్పెషల్ ఎడ్యుకేటర్ శేఖర్ పాటల పోటీలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ చంద్రశేఖర్ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివంగులైన విద్యార్థులను తక్కువ చూడకూడదని వారికి అభిరుచి ఉన్న అన్ని రంగాల్లో చేయూతనివ్వాలని అప్పుడే వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం లు భాస్కర్ రాజశ్రీ రమేష్ మోహన్ శ్రీనాథ్ తదితరులున్నారు

## ఘనంగా శ్రీకాంత్ వర్ధంతి



**గోపాలపేట సూర్య :** తొలి ఉద్యమకారుడు శ్రీకాంత్ ఆచారి వర్ధంతిని గోపాలపేట మండలంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బస్టాండ్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కే బాలరాజు సర్పంచ్ అభ్యర్థి కర్రోల్ల స్వప్న మాజీ సర్పంచి శ్రీనివాసులు నాయకులు శివ ఎద్దుల గోపాల్ నాగరాజు రాజు

## అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 1,00,000/- విరాళం అందజేసిన రాఘవేంద్ర శెట్టి



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ గురుస్వామి కీ.శే రంగయ్య గురుస్వామి కుటుంబ సభ్యులు విజయలక్ష్మీ వారి కుమారుడు రాఘవేంద్ర శెట్టి ( ఒక లక్ష రూపాయలు )లి విరాళాన్ని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రం లో నిర్మిస్తున్న ఉప ఆలయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా గతంలో రంగయ్య గురుస్వామి సంకల్పం మేరకు ప్రకటించి అయ్యప్ప సేవాసమితి గురుస్వామి శ్రీ గోపాల కృష్ణ గురుస్వామి, అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు, ఆలయ ప్రధాన అర్చకులు జంగం నటరాజ్, విశ్వనాథం గంగాధర్, మణికంఠ రాజు, కందే నరేష్, కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించి ధన్యవాదములు తెలిపారు.

## జోరుగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కార్యక్రమం




**శ్రీరంగాపూర్ నారాయణన్యూస్ :** మండల పరిధిలో ఈరోజు మూడవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి నారాయణ తెలిపిన వివరాల ప్రకారం శ్రీరంగాపూర్ మండలంలో సర్పంచ్ పోటీగా ఒక దరఖాస్తు వార్డు మెంబర్ కి నాలుగు దరఖాస్తులు రావడం జరిగింది. అదేవిధంగా వెంకటాపూర్ గ్రామ క్లస్టర్ లో సర్పంచ్ అభ్యర్థులుగా జాగంపేట, నాగసానిపల్లి గ్రామాల నుంచి ఒక్కో దరఖాస్తు లు రాగా వార్డు మెంబర్లకి జానంపేట:11, నాగసానపల్లి: 1 రావడం జరిగింది. నగరాల క్లస్టర్ నుంచి ఒక సర్పంచ్ అభ్యర్థి 4 వార్డు మెంబర్లుగా పోటీ చేయడం జరిగింది. కంబల్లాపూర్ క్లస్టర్ నుంచి కంబల్లాపూర్ ఎటువంటి దరఖాస్తులు చేయకపోగా షేర్ పల్లి గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా రెండు దరఖాస్తులు రావడం జరిగింది. తాటిపాముల క్లస్టర్ నుంచి ఎలాంటి నామినేషన్ దరఖాస్తులు పొందుపరచలేదని ఎంపీడీవో రవి నారాయణ తెలియజేశారు.

## 25 సర్పంచ్ స్థానాలు 31 వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు



**మక్తల్ సూర్య న్యూస్** మండలం లోని ఆయా గ్రామాలలో మొదటి రోజు డిసెంబర్ 3న 25 సర్పంచ్ స్థానాలకు 31 వార్డు సభ్యులకు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అభ్యర్థులు అందజేసినట్లు ఎంపీడీవో రమేష్ తెలిపారు

## ఊట్కూర్‌లో స్వతంత్ర అభ్యర్థి డి. శ్వేత నామినేషన్ దాఖలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలో మూడో విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థి డి. శ్వేత తన నామినేషన్ పత్రాలను బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి గండు కృష్ణకు సమర్పించారు. నామినేషన్ దాఖలు సందర్భంగా డి. శ్వేత మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, మహిళా సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల కృషి కోసం పోటీలో దిగుతున్నానని డి. శ్వేత ఈ సందర్భంగా తెలిపారు.

## యాంటీ కరప్షన్ కరపత్రం ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** ఆంటి-కరప్షన్ వీక్%-%2025 సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు వారాంతం పాటు జరగనున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా సిద్ధం చేసిన ఆంటి-కరప్షన్ అవగాహన పోస్టర్ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలందరి మధ్య అవినీతిని నిర్మూలించేందుకు అవసరమైన అవగాహన, బాధ్యత మరియు పారదర్శకతను పెంపొందించడానికి ఇటువంటి కార్య క్రమాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నిరంతర అవగాహన, నైతిక విలువలు, ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ వ్యవస్థల్లో నిజాయితీ, సమగ్రత మరింత బలపడుతుందని తెలిపారు. ఆంటి-కరప్షన్ బ్యూరో, మహబూబ్‌నగర్ రేంజ్ ఈ వారంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. అవగాహన డ్రైవ్ లు,పోస్టర్ల పంపిణీ, ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌రీచ్ కార్యక్రమాలు, సిబ్బంది ప్రజలకు అవగాహన సెషన్లు నిర్వహించడం వంటివి ఇందులో భాగం. అవినీతి చర్యలను అరికట్టడం, ప్రజల్లో అప్రమత్తతను పెంచడం, అవినీతి రహిత పరిపాలన సమాజ ఆర్థికాభివృద్ధికి కీలకమని తెలియజేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం.కలెక్టరేట్‌కు చెందిన పలువురు అధికారులు, అలాగే ఏసీబీ ఇన్స్పెక్టర్లు ఎస్.ఎ. ఖాదర్ జిలాని, పి. లింగస్వామి మరియు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రాథమిక పాఠశాల (సీపీఎస్)లో ప్రపంచ దివ్యాంగ దినోత్సవం



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందు జమాన్ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు.దివ్యంగా విద్యార్థుల తో ఆటలు ఆడించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మండల విద్యాధికారి కృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యంగా విద్యార్థులు కేవలం శారీరకంగా మాత్రమే దివ్యంగులు కానీ మానసికంగా కాదు అని అన్నారు. దివ్యంగా విద్యార్థులపై వివక్ష చూపరాదు అని, దివ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అట్టి విద్యార్థుల ను బాగా చూసుకొని, వారిని సాధారణ విద్యార్థులతో కలిసి చదివించాలి అని సూచనలు చేశారు. అలాగే దివ్యంగా ఉపాధ్యాయులు అంజప్పను పాఠశాల ఉపాధ్యాయ బృందం, సన్మానించారు. అంజప్ప ఉపాధ్యాయుడుని ఆదర్శంగా తీసుకోని విద్యార్థులు గోప్ప వారు కావాలని సూచించారు. అదేవిదంగా దివ్యంగా దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రత్యేక ఉపాధ్యాయులు (స్పెషల్ టీచర్స్) విజయలక్ష్మి,గోపాల్, భాగ్యమ్మ. ఉపాధ్యాయులు ఉసెనప్ప, శంకర్, తారబాయి, సిఆర్పి %శ్రీబ%మహిపాల్, రాములు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**- శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనండి.**

**- కట్టుదిడ్డమైన పర్యవేక్షణలో గద్వాల జిల్లా : ఎస్పి టి శ్రీనివాసరావు**



**గద్వాల సూర్యన్యూస్:** ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ మరియు మూడో విడత నామినేషన్ ప్రారంభ ప్రక్రియ ఒకేరోజు జరుగుతున్న వేళ జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు జిల్లా ప్రజలను, అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాంతియుతంగా, నమ్మకంగా, చట్టపరంగా ఎన్నికల లో పాల్గొనాల్సిందిగా కోరారు. ఇట్టి ప్రక్రియలో మీ భద్రత కు మాదే బాధ్యత ఎక్కడైనా ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తే ఫిర్యాదు చేయండి అండగా ఉంటాము అని తెలిపారు. ఇటిక్యాల, ఎర్రవల్లి, అల్లంపూర్, మానవపాడు, ఉండవెల్లి గ్రామాల్లో మూడో విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల వాతావరణం మరింత చురుకుగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎర్రవల్లి పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఉద్రిక్తతలేమీ లేకుండా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, అభ్యర్థులు భయం లేకుండా %-% ఒత్తిడి లేకుండా %-% స్వేచ్ఛగా తమ హక్కులను వినియోగించుకోవడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా మొదటి విడత నామినేషన్‌ల ఉపసంహరణకు బుధవారం చివరి తేదీ కావడంతో, ఎవరి మీదా ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని పోలీసులు హెచ్చరించారు. ఎవరు అభ్యర్థులను బెదిరించడం, ఆపడం, ఒత్తిడి చేయడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్రమైన నేరమని స్పష్టంగా చెప్పారు. అభ్యర్థులు లేదా వారి కుటుంబ సభ్యులపై ఎవరైనా ఒత్తిడి చేస్తే, బెదిరిస్తే లేదా ఉపసంహరణకు బలవంతం చేస్తే వారు తక్షణం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు, వెంటనే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## విద్యార్థులకు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం ద్వారా సైబర్ మోసాలు, నివారించే మార్గాలపై అవగాహన



**గద్వాల సూర్యన్యూస్:** సైబర్ ప్రపంచం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజల భద్రతను కాపాడే కర్తవ్యాన్ని మరింత బలపరిచే లక్ష్యంతో, రాష్ట్రవ్యాప్తంగా పోలీసుశాఖ "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిం చింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సైబర్ మోసాలు, వాటిని నివారించే మార్గాలపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యం. జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశించారు. ఆయన పర్యవేక్షణలో డి%-4-%సి సిబ్బంది నిర్వహిస్తున్న నెలవారి "సైబర్ జాగృక్తా దివాస్" లో భాగంగా బుధవారం చెనుగోనిపల్లె గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి డిజిటల్ వాతావరణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీస్తుందని వారు స్పష్టంచేశారు. ఆన్లైన్ లావాదేవీలు పెరగడం, సోషల్ మీడియా వినియోగం విస్తరించడం వంటివి సైబర్ నేరగాళ్లకు కొత్త అవకాశాలను తెచ్చిపెట్టాయని, లోన్ అప్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, ఫేక్ ట్రేడింగ్ మొదలగున్న రకాల ఫ్లాట్స్ ప్రస్తుతం జరుగుతున్నట్లు తెలిపారు. అందుకే ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండటం తప్పనిసరని అధికారులు పేర్కొన్నారు. పోలీసులు ముఖ్యంగా "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే మొదటి గంటలో 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేస్తే కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సమాచారం విద్యార్థులు మరియు ప్రజల్లో మంచి స్పందన కలిగించింది. డిజిటల్ అరెస్ట్ పేరిట మోసం చేసే కొత్త తరహా నేరాలకు కూడా అధికారులు ప్రత్యేకంగా దృష్టి ఆకర్షించారు. పోలీసు శాఖ ఎటువంటి సందర్భంలోనూ ఆన్లైన్ లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయదని, అలాంటి విధానాలు పూర్తిగా మోసపూరితమని హెచ్చరించారు. భయపెట్టి డబ్బు దోచుకునే ప్రయత్నాలను ప్రజలు నిర్లక్ష్యంగా తీసుకోవాలని, ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు కొనసాగనున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం ద్వారా ప్రతి ఇంటికి సైబర్ భద్రత సందేశాన్ని చేరవేయడం లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, పాఠశాలలు, పట్టణ ప్రాంతాల్లో ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచే చర్యలు చేపడుతున్నారు. సైబర్ నేరాలపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అప్రమత్తతే ప్రధాన ఆయుధమని డి 4 సి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డి%-4-%సి సిబ్బంది రమేష్ చారి, గద్వాల్ టౌన్ సైబర్ వారియర్ రాజు, పాఠశాల హెడ్‌మాస్టర్ జి ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సురేందర్, అబ్దుల్ అయుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పడమటి ఆంజనేయస్వామి జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు : సిఐ. రామ్ లాల్




**మక్తల్ సూర్యన్యూస్** పట్టణంలో పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్‌లాల్ తెలిపారు. మక్తల్ పట్టణంలో 9వ తేది వరకు జరుగుతున్న పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరగేందుకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు మక్తల్ సీఐ రామ్‌లాల్, మక్తల్యస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డిలు తెలిపారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచనల మేరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక అంబులెన్స్ సదుపాయం సిద్ధంగా ఉంచడంతో పాటు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక సాయుధ పోలీసులతో రోప్ పార్టీ ని ఏర్పాటు చేసి నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగిందని, భక్తులకు సేవా సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ను మక్తల్ గ్రామ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జాతరలో దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అవసరమైన పోలీస్ సిబ్బందిని నియమించి ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, దేవాలయ పరిసరాలలో శాంతిభద్రతలను నిర్ధారించేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏవైనా అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించే విధంగా పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భక్తులు శాంతియుత వాతావరణంలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పోలీసులకు సహకరించాలని సీఐ రామ్‌లాల్ కోరారు.

## 6న ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్ అవగాహన సదస్సు



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్ :** బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనములో ఈ నెల 6న ఫార్మసీ ఆడిటోరియంలో జరగబోయే ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ ప్రోగ్రాం యొక్క కరపత్రమును పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం పి రమేష్ బాబు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, కీనోట్ స్పీకర్‌గా డాక్టర్ సంజీబ్ కె.ఆర్ పౌల్, సీనియర్ సైంటిస్ట్ సిఎస్ఐఆర్ - ఐఐసిటి హైదరాబాద్, అతిథిగా రిజిస్ట్రార్ పి రమేష్ బాబు పాల్గొంటారు. ఈ అవేర్నెస్ ప్రోగ్రాం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ఈఎఫ్ఎస్ అండ్‌టి గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ కన్వీనర్, నోడల్ ఆఫీసర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ సెల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, కో కన్వీనర్ డాక్టర్ ఎం రాజశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, పాల్గొన్నారు.

## శ్రీ దత్త జయంతికి ముస్తాబైన ఊట్కూర్ దత్త త్రిలింగేశ్వర ఆలయం

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల శివారులోని ప్రసిద్ధ శ్రీ దత్త త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ దత్త జయంతి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు పద్మావతి, మాజీ ఎంపీటీసీ కె. శివరామరాజు తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మకర్తలు మాట్లాడుతూ దత్తజయంతిని పురస్కరించుకుని గురువారం దేవాలయంలోని శ్రీ దత్తాత్రేయ స్వామివారికి గురుదర్శనానంద విజయార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ?అనంతరం, దేవాలయంలో ప్రతి పౌర్ణమి రోజున నిర్వహించే శ్రీగురు చరణానంద దత్తయ్య రాజయోగి పాదుక పూజ కార్యక్రమాలు కూడా యథావిధిగా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. భక్తులందరూ ఈ పూజా కార్యక్రమాలకు హాజరై, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

## ఊట్కూర్ మండలంలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ మందగం

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలో జరుగుతున్న స్థానిక సంస్థల 3వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ అంతంత మాత్రంగానే సాగింది. మండలంలోని ఊట్కూర్, తిప్రస్‌పల్లి, పగిడి, పెద్ద జట్రం, చిన్న పొర్ల, పులిమామిడి వంటి ఆరు కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాటు పూర్తిచేశారు. మొత్తం 23 సర్పంచ్, 220 వార్డు సభ్యుల స్థానాలకు గాను 44,492 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు కేవలం 14 మంది సర్పంచ్ అభ్యర్థులు, 10 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో కిషోర్ వివరించారు. నామినేషన్ల గణాంకాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో అభ్యర్థుల రద్దీ పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.

## ప్రజా భద్రత పోలీసు బాధ్యత




**నవాబుపేట్ సూర్యన్యూస్:** జిల్లా ఎస్పీజానకి ఆదేశాల మేరకు మండల పరిధిలోని చాకలిపల్లి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నియమావళి అవగాహనలో భాగంగా ప్రజాభద్రత పోలీసు బాధ్యత" కార్యక్రమాన్ని ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా శాంతియుతంగా నిర్వహించాలని, ఎలాంటి వాగ్వివాదాలు, గొడవలు, రాత్రివేళ గుంపులుగా తిరగడం,మద్యం సేవించి అల్లర్లు చేయరాదని, ఓటు హక్కు అమ్మకూడదు, అమ్మేవారి, కొనేవారి వివరాలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, అనుమతి లేకుండా బైక్ ర్యాలీలు, స్టంట్లు, భారీ సౌండ్ సిస్టమ్స్,వినియోగించరాదని ఆయన అన్నారు.

## వాల్మీకి పూజారులకు వస్త్రాల పంపిణీ



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశేలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్వారి అరవిందరావు, పట్వారి అనిల్ ఆధ్వర్యంలో 300 మంది వాల్మీకి పూజారులకు వస్త్రాలు అందజేశారు. దేవాలయ కళ్యాణమండపం లో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వాల్మీకి పూజారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంరెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, అర్చకులు రమేష్ చారి, మధుసూదనాచారి, రవి సోమేంద్ర ,చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చేయూతనివ్వాలి - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు సూర్యన్యూస్:** దివ్యాంగులకు చేయూతనివ్వాలని, గౌరవంగా చూడాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బ్రహ్మమానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో దివ్యాంగులు అందరితో సమానం అని, దయా,జాలి కాకుండా చేయూతనిచ్చి గౌరవించాలని కోరారు. దివ్యాంగులను అగౌరపరిస్తే ఆర్‌పిడబ్ల్యుడి యాక్ట్ 2016 ప్రకారం చట్టపరంగా శిక్షలు ఉంటాయన్నారు. దివ్యాంగులకి కావలసిన చట్టపరమైన న్యాయపరమైన ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా జిల్లా న్యాయ సేవ సమితిని సంప్రదించి,సేవలు పొందగలరని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు విద్యతో పాటు వారికి కావలసిన అవసరాలను గుర్తించి సేవలందించడం అభినందనీయమన్నారు. దువ్యంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దివ్యాంగుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కార్యదర్శి నరేందర్,జిల్లా అధ్యక్షులు మధుసూదన్, విజయ భాస్కర్ రెడ్డి,యూబి ఐ చీఫ్ మేనేజర్ రాజేష్,మేనేజర్ నాగరాజు, రిటైర్డ్ డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ శివన్న, పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి అంజనేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, పాఠశాల వ్యవస్థాపకులు గన్నోజు చంద్రశేఖర్ పాల్గొన్నారు.అనంతరం పిల్లలందరికీ బహుమతులు ప్రధానం చేశారు.

## సంఘటన్ సృజన్ అభియాన్‌తో డీసీసీల ఎంపిక

### - ఈనెల 5న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ బాధ్యతల స్వీకరణ - టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ఏఐసీసీ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా దేశవ్యాప్తంగా డీసీసీ అధ్యక్షుల నియామకం చేపట్టినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో 30 ఏళ్ల నుంచి క్రమశిక్షణ, నిబద్ధతగా ఉన్న బీసీ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ ను డీసీసీ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 14 మంది బీసీలను డీసీసీ అధ్యక్షులుగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన నూతన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆయన నుంచి ఇంటి భారీ ఎత్తున ర్యాలీ పార్టీ కార్యాలయం వరకు ఉంటుందని, అనంతరం 11 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు. వాకిటి శ్రీహరితోపాటు ఎమ్మెల్యేలు, పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతురావు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మాట్లాడుతూ సంజీవ్ ముదిరాజ్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మూడు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. సంజీవ్ ముదిరాజ్ ను డీసీసీ అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన నేతృత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్. డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే ఏదైనా సాధించవచ్చు



**గద్వాల సూర్య న్యూస్:** బుధవారం నాడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పరిష్కరించుకొని గద్వాల ఇండోర్ మైదానంలో మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు (స్థానిక సంస్థలు) తో కలిసి లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు తమపై తమకు నమ్మకం ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చు అని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వారి హక్కులను కాపాడేందుకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి ప్రత్యేక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతినెల చివరి రోజున ఆయా మండలాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అక్కడ దివ్యాంగుల హక్కుల గురించి కూడా వివరించేలా సంబంధిత తహసీల్దారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మహిళ వికలాంగ సంఘాలు కూడా ఏర్పాటు చేసి సభ్యుల ఉపాధి నిమిత్తం ప్రత్యేక రుణాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేసే విషయం ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు ప్రతి నెల సదరన్ క్యాంపులకు వచ్చే దివ్యాంగులకు వారి గ్రామాల నుంచి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి సహకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు అంతకుముందు పలువురు దివ్యాంగ సేవ సంఘం నేతలు మాట్లాడారు అనంతరం దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు దివ్యాంగులను సన్మానించారు. అంతకుముందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గాంధీ చౌక్ నుంచి ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీలో దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సునంద విద్యా శాఖ అధికారిని విజయలక్ష్మి, డివైఎస్ఓ కృష్ణయ్య డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు, డిసిపిఓ నరసింహా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు శ్రీనివాసులు లక్ష్మణ స్వామి జిల్లా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు చంటిబాబు బీసమ్మ, లక్ష్మీకాంతరెడ్డి నరసింహులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరిన ఎర్రవల్లి గ్రామస్తుల రిలే నిరాహారదీక్షలు



**చారకొండ,సూర్య న్యూస్:** డిండి ఎత్తిపోతలో భాగంగా చారకొండ మండలం ఎర్రవల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోకారం-ఎర్రవల్లి రిజర్వాయర్ ముంపు నుండి ఎర్రవల్లి,ఎర్రవల్లి తండా గ్రామాలను ముంపు నుండి కాపాడాలని ఎర్రవల్లి,ఎర్రవల్లి తాండా గ్రామాల ప్రజలు బుధవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా భూ నిర్వహితులు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యం తగ్గిస్తే ఏ రకంగానై ఇబ్బంది లేదనీ,అందుకు భిన్నంగా నీటి సామర్థ్యం పెంచి గ్రామాలను ముంపునకు గురవుతున్నా నిర్లక్ష్యం వహించడంలో అధికారులు,ప్రజాప్రతినిధుల ఆంతర్యం ఏమిటంటూ వారు విమర్శించారు.గతంలో 2016 సంవత్సరంలో సర్వే చేయడానికి వచ్చిన అధికారులు కేవలం కాలువ నిర్మాణమనీ,మఖ్య పెట్టే సర్వేలు చేస్తూ..ఏ భూములు ముంపుకు గురికావని రెండు గ్రామాల ప్రజలను మోసపూరిత మాటలు చెప్పి అదేవిధంగా పోర్జరీ సంతకాలు, బ్యాంకు అకౌంట్ నెంబరు తీసుకుని మోసం చేశారని అన్నారు. తీరగా చూస్తే..నేడు రెండు గ్రామాలు ముంపుకు గురవుతున్న విషయం భూ సేకరణ నోటిఫికేషన్ తో బాధితులను మరింత ఆవేదనకు గురిచేశారని వారు తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం లో భాగంగానే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే ఎన్నిసార్లు ముప్పుకు గురైన గ్రామాల ప్రజలు కలవడానికి పోతే బాధ్యతా రహితంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమనీ,సమస్య పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు అధికారులను,ప్రజాప్రతినిధను హెచ్చరించారు. ఎర్రవల్లి-గోకారం రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి ముంపు నుండి ఇరు గ్రామాలకు విముక్తి కలిగించే విధంగా అధికారులు,ప్రజా ప్రతినిధలు నుండి హామీ వచ్చేవరకు స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు బహిష్కరిస్తామని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. రిలే దీక్షలో అల్వాల్ బాలయ్య,లాలూ అల్వాలచంద్రయ్య,సుగిరివీరయ్య,అంజయ్య,రెడ్యా నాయక్,రాములయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామస్తుల ప్రజలు రెండవ రోజు రిలే నిరాహార దీక్ష విజయవంతం చేశారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష, జరిమానా



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష, తో పాటు జరిమానా విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాలు... కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన మూడవత్ వినోద్‌కు ఒకరోజు జైలు శిక్ష, ఆరు వందల జరిమానా, అదేవిధంగా కల్వకుర్తి పట్టణం ఇంద్రానగర్ కాలనికి చెందిన మొతిన్‌ఖాన్‌కు ఒకరోజు జైలు శిక్ష తో పాటు వంద రూపాయల జరిమానా కల్వకుర్తి సివిల్ జడ్జి కావ్య విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి



**వెల్దండ సూర్యన్యూస్.** మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి . వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శ్రీకాంతాచారి త్యాగం మరువ లేనిదని వారు అన్నారు కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు అన్నదానం కృష్ణయ్య చారి .పాండురంగ చారి. జంగా చారి. రామాచారి. రామకృష్ణ చారి. శోభన్ బాబు. పురుషోత్తం చారి. జగన్ చారి. శ్రీశైలం చారి. రమేష్ చారి. తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి వారికి ఘనంగా హంస వాహన సేవ



**దేవరకద్ర సూర్య న్యూస్:** చిన్న రాజమూరు ఆంజనేయుస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి స్వామివారికి ఘనంగా హంస వాహన సేవ మరియు అభిషేకం అలంకరణ .కొనసాగించారు. బ్రహ్మోత్సవల సందర్భంగా .బుధవారం స్వామివారికి అభిషేకం రాత్రికి ప్రబోత్వ కార్యక్రమం. గురువారం. రోజు స్వామివారికి పంచామృత అభిషేకం అలంకరణ రాత్రికి అశ్వవాహన సేవ కార్యక్రమం. మరియు. గురువారం స్వామివారికి పంచామృత అభిషేకం అలంకరణ రాత్రికి గజవాహన సేవ రథోత్సవం. శుక్రవారం రోజు స్వామివారికి అవామృత స్నానం పల్లకి సేవ. ఇలా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ చైర్మన్ గోపాల చారి. ఈవో శ్యాంసుందర్ చారి. రాఘవేంద్ర చార్యులు తెలియజేశారు..

## మూడో విడత ఎన్నికల నిర్వహణలో ఐదు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు..

**సూర్య ఉండవెల్లి న్యూస్.** మండలంలోని 15 గ్రామపంచాయతీలోని తెలంగాణ రాష్ట్రం ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికల నిర్వహణ కొనసాగుతుంది. బుధవారం నాడు సర్పంచుల నామినేషన్ల ప్రక్రియ అధికారులు నిర్వహించారు. మండలంలోని బైరాపురం గ్రామపంచాయతీలో రెండు అభ్యర్థులు సర్పంచులుగా నామినేషన్ వేసినట్లు బొంకురు గ్రామపంచాయతీలో ఒకటి మారు మునగాల వన్ గ్రామపంచాయతీలో ఒకటి కంచిపాడు గ్రామపంచాయతీలో ఒకటి సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు అసిస్టెంట్ ఎన్నికల నిర్వహణ అధికారి తిరుపతన్న తెలిపారు. వార్డు నెంబర్లు మారుమన గల వన్ గ్రామపంచాయతీ పరిధిలో నలుగురు వార్డులకు నామినేషన్ దాఖలు అయినట్లు వారు తెలిపారు. నామినేషన్ల పరిధిలో 144 సెక్షన్ పోలీస్ సిబ్బంది అధికారుల పర్యవేక్షణ ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ఆయా గ్రామపంచాయతీలోనూ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేలా పోలీసులకు ప్రత్యేక శిక్షణ

### - డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్



**మరికల్ సూర్యన్యూస్:** మండలపరిధిలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తించే పోలీసులకు మరికల్ గురుకుల పాఠశాలలో పోలీసులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఎస్పీ నల్లపు లింగయ్య డిసిఆర్‌బి డీఎస్పీ మహేష్ మార్గదర్శకులుగా హాజరై పోలీసు సిబ్బందికి ఎన్నికల సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలు ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మరియు ప్రవర్తనా నియమావళి మోడల్‌కోడ్ ఆఫ్ కంటెంట్ పై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉంటూ, రాజకీయ పార్టీలతో పక్షపాతం లేని విధంగా చట్టపరంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.పోలింగ్ సెంటర్‌ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు అక్రమంగా డబ్బు మద్యం బహుమతుల పంపిణీ ఓటర్లకు బెదిరింపులు వంటి సంఘటనలు గమనిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లకు పూర్తి రక్షణ భద్రత సహకారం అందిస్తూ శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఏవైనా రాజకీయ పార్టీల ఒత్తిళ్లకు లోనుకాకుండా ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి అని స్పష్టం చేశారు. ఓటు ప్రదేశాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 ఐపీఎస్ సెక్షన్, డ్రై డే, ప్రత్యేక నిబంధనలు, మహిళా భద్రత వంటి అంశాలపై వివరించారు.సీసీ కెమెరాలు ద్వారా నిఘా ఉంచాలని, ఎలాంటి గొడవలు జరిగే ఆస్కారం ఉన్న గొడవలు జరుగుతున్న వెంటనే పై అధికారులకు నివేదించాలని సూచించారు. పోలీసులు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే కేసులు నమోదు చేయాలని. పోలింగ్ స్టేషన్ల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ప్రచార నిషేధం, గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని తెలిపారు. ఓటర్లపై ఒత్తిడి, ప్రలోభాలకు అవకాశమివ్వకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఎటువంటి వివాదాలు తలెత్తినా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో తగిన శ్రద్ధ, క్రమశిక్షణ, సమయపాలన, యూనిఫామ్ నిట్ టర్నవట్ ధరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సైలు రాము, రాజశేఖర్, రమేష్,మహేశ్వరి, సునీత, సర్కిల్ పరిధిలోని పోలీసు కానిస్టేబుళ్లు, హెూంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల మండలంలో గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

### - 27 గ్రామపంచాయతీలకు, 222 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల స్వీకరణ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నామినేషన్ మూడవ విడత ప్రక్రియ ఉప్పునుంతల మండలంలో బుధవారం ప్రారంభమైంది. మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీలలో మొత్తం 222 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగేలా ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ డిసెంబర్ 5వ తేదీ వరకు కొనసాగనుంది. నామినేషన్ పత్రాల అందుబాటు కేంద్రాలు: రైతు వేదికలు: ఉప్పునుంతల, పిరాట్వానిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలు: లక్ష్మాపూర్, సదగోడు, గువ్వలోనిపల్లి, పెనిమిల్ల, వెల్టూరు అభ్యర్థులు తమకు సంబంధించిన క్లస్టర్లలో ఏర్పాటుచేసిన ఈ కేంద్రాలకు హాజరై నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని అధికారులు స్పష్టం చేశారు. శాంతియుత ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సాగేందుకు మండల ఎస్సై వెంకట్ రెడ్డి నేతృత్వంలో ప్రతి క్లస్టర్ వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు."ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాం. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోస్టు చేసినా, పంచుకున్నా కఠిన చర్యలు తీసుకుంటాం," అని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు. నామినేషన్ కేంద్రాల వద్ద రోజంతా పోలీసు శాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించింది.

## విద్యార్థి ధృవపత్రాలను ఆన్లైన్ లో పొందవచ్చు-డిజిటల్ రూపంలో అందజేత

### - సైబర్ హైట్స్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఏంఓయు



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం విద్యార్థులకు అందించే డిజిటల్ సేవలను మరింత మెరుగుపర్చడానికి సైబర్ హైట్స్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు తమ ఇళ్ల నుంచే ఆన్‌లైన్ విధానంలో అవసరమైన విద్యా ధృవపత్రాలు మరియు పరీక్షలకు సంబంధించిన సేవలను పొందే అవకాశాన్ని కల్పించడం ప్రధాన లక్ష్యం. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులు కన్వొకేషన్ సర్టిఫికేట్, మైగ్రేషన్ సర్టిఫికేట్, కన్సాలిడేటెడ్ మెమొరాండమ్ ఆఫ్ మార్క్స్ ,ప్రొవిజనల్ సర్టిఫికేట్ తదితర అనేక ధృవపత్రాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అదనంగా, పేరు మార్పు అభ్యర్థనలు, జెన్యూనిటీ సర్టిఫికేట్ వెరిఫికేషన్, అలాగే పరీక్షా విభాగానికి సంబంధించిన వివిధ సేవలు వేగవంతంగా, ఖచ్చితంగా, పారదర్శకంగా అందించబడతాయి. ఈ డిజిటల్ సమన్వయం ద్వారా మానవ జోక్యం గణనీయంగా తగ్గి, ఆలస్యం నివారించబడుతూ, సేవల సమర్థత మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం రియల్-టైమ్ ట్రాకింగ్, డోర్‌స్టెప్ డెలివరీ, మరియు సెక్యూర్ ఆన్‌లైన్ పేమెంట్ వంటి ఆకర్షణీయ సదుపాయాలు కూడా ఈ వ్యవస్థలో కల్పించబడుతున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రొ. జి.ఎన్. శ్రీనివాస్, వైస్-చాన్సలర్, ప్రొ. పి. రమేశ్ బాబు, రిజిస్ట్రార్, డా. కె. ప్రవీణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, మరియు శ్రీ బి. సదానందం, మేనేజింగ్ డైరెక్టర్, సైబర్ హైట్స్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ నూతన నేతృత్వం మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం విశ్వవిద్యాలయ డిజిటల్ మార్పు లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు మెరుగైన, పారదర్శకమైన, సాంకేతిక ఆధారిత సేవలను అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ క్రొత్త డిజిటల్ సేవలు వేలాది మంది విద్యార్థులకు లాభపడనున్నాయి.

## గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ అమ్మకం!!! కంగుతిన్న కస్టమర్లు



**అలంపూర్ సూర్య న్యూస్ :** గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ కొనుగోలు చేసి కస్టమర్లు కంగుతున్న సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ లోకల్ బాడీ ఎలక్షన్స్ లో భాగంగా కొంకల గ్రామానికి వెళ్లారు అక్కడ ఒక దుకాణ దారుడి నుంచి ఒక థంసప్ బాటిల్ ను కొనుగోలు చేశారు. కూల్ డ్రింక్ ను సేవించి దానిపై ముద్రించిన తేదీని చూసి అవక్కయ్యారు, అది ఒక కాలం చెల్లిన కూల్ డ్రింక్ ఇదే విషయాన్ని దుకాణదారునికి చూపించగా మాకు చదువు రాదు సార్ మాకు శాంతినగర్ లోని డీలర్ లక్ష్మీనారాయణ వీటిని సప్లై చేశారు అని చెప్పారు డీలర్ ఫోన్ నెంబర్ తీసుకొని వారికి ఫోన్ చేయగా మీరు ఎవరికి చెప్తారో చెప్పుకోండి అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పాడు. లక్ష్మి నారాయణ ఇంతకుముందు కూడా కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ విక్రయించాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ వార్తలు వినియోగదారుల భద్రతను ప్రమాదంలో పడేసి దుకాణల నిర్లక్ష్యపు వైఖరిని ఎత్తిచూపుతున్నాయని, ఈ ఘటన వినియోగదారులలో ఆందోళన కలిగించిందని రాజా గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నిరోధించడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించి ప్రజల ప్రాణాలతో చలగాటమాడే ఇలాంటి డీలర్ల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌడు డిమాండ్ చేశారు

## ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈ నెల 10న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## సజావుగా నామినేషన్లు పక్రియ షూరు

### - మండలంలో సర్పంచ్‌లకు 8,వార్డులకు 16 నామినేషన్ దాఖాలు



**లింగాల, సూర్య న్యూస్** :గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దృష్ట్యా మండలంలో ఏర్పాటు చేసిన 8 క్లస్టర్లలో బుధవారం నామినేషన్ పక్రియ సజావుగా షురూ కాగా మండలంలో 23 గ్రామపంచాయతీ సర్పంచులకు 8 నామినేషన్, 206 వార్డు స్థానాలకు 16 నామీనేషన్ దాఖాలు అయినట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. సర్పంచ్ స్థానాలకు లింగాల, పద్మన్నపల్లి, కొట్టకుంటపల్లి, అంబటిపల్లి, శాయిన్ పేట, అప్పాయి పల్లి, రాంపూర్, కోమటికుంట గ్రామ పంచాయతీ లకు ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లు దాఖాలు అయ్యాయి. అదేవిదంగా మండలంలో వార్డు స్థానాలకు లింగాల 1,అంబటి పల్లి 3,అప్పాయి పల్లి 5,బకారం 1,కోమటి కుంట 6 నామినేషన్ దాఖాలు అయినట్లు ఎంపీడీఓ చంద్ర శేఖర్ తెలిపారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**వెల్దండ సూర్య న్యూస్.** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోనీ ఎం ఆర్ సి లో భవనం వద్ద. మండల విద్యా అధికారి చంద్రుడు. ఆధ్వర్యంలో దివ్యాంగు విద్యార్థులకు పోటీలు నిర్వహించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. సునీత. దాసు. సరిత. గీత. అనిత. ఎం ఐ ఎస్. బాలయ్య గౌడ్. తిరుపతయ్య. అన్య. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** చేపల వేటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రావుల చంద్రయ్య(48)అనే వ్యక్తి యొక్క దుస్తులు,చెప్పులు,సెల్ ఫోన్ గ్రామంలోని పోచమ్మ కుంట గట్టుపైన ఉండటం వలన చేపల వేటకు వెళ్లి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కాగా చంద్రయ్యకు భార్య ఇద్దరు కుమారులు కలరు. ఈ విషయంపై ఎస్సై విక్రమ్ ను వివరణ కోరగా చంద్రయ్య ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని ఇంతవరకు ఎలాంటి ఆచూకీ లభించలేదని ఆయన అన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బోర్డర్ చెక్‌పోస్టులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం రోజు ఆకస్మికంగా పలు చెక్‌పోస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణపేట మండలంలోని జలాల్పూర్ చెక్‌పోస్ట్ (కర్ణాటక బోర్డర్), దామరగిద్ద సమీపంలోని కాన్కుర్తి బోర్డర్ చెక్‌పోస్ట్ లను ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎస్ఎస్‌టి టీమ్‌లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంలో అక్రమ రవాణా, మద్యం, డబ్బు మరియు ఇతర విలువైన వస్తువుల ప్రవేశాన్ని నిరోధించేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచిస్తూ వాహనాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలి అని అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని అవసరమైతే వీడియో రికార్డింగ్‌తో తనిఖీలు కొనసాగించాలని ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో పరిధిలో మొత్తం 06 బోర్డర్ చెక్‌పోస్టులు, 05 ఎస్ఎస్‌టి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. సరిహద్దు మార్గాలన్నింటి లోనూ మరియు గ్రామ పరిధిలోని మార్గాలను కూడా నిరంతరం నిఘా ఉంచి తనిఖీలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడానికి పోలీసు శాఖ పూర్తి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఎస్పీ తెలిపారు

## సనాతన ధర్మం మానవాళికి ఆదర్శం : పరమత సహనాన్ని పాటించాలి

### - బీర లింగేశ్వర వీధిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** సనాతన ధర్మం పరమత సహనాన్ని పాటించడం ద్వారా మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని గురు స్వాములు భగవంతు, రఘువీర్, శంకర్, నరసింహులు అన్నారు. మండల కేంద్రంలోని బీర లింగేశ్వర వీధిలోని కటికేరి అశోక్ కత్తి స్వామి నివాసంలో బుధవారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారికి పంచామృత అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి గురుస్వాములు ప్రసంగించారు.?గురుస్వాములు మాట్లాడుతూ, అయ్యప్ప మాల ధారణ చేసిన భక్తులు ఎంతో నిష్ఠతో కఠినమైన దీక్షను చేపట్టి శబరిమల యాత్ర చేస్తారని తెలిపారు. అయ్యప్ప మాల ధారణ చేసిన భక్తులే కాకుండా శరణము అని మనస్ఫూర్తిగా కొలిచిన వారికి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని వారు భక్తులకు వివరించారు. సనాతన ధర్మం యొక్క ముఖ్య లక్షణమైన సర్వమత సమానత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ?ఈ పవిత్ర కార్యక్రమంలో, ఈ సంవత్సరము 18వ సారి మాల ధారణ చేసుకొని శబరిమలకు బయలుదేరుతున్న భానుచందర్ గురుస్వామి, పోర్ల బోయ కథలప్ప గురు స్వాములను ఘనంగా సన్మానించారు. వారి నిష్ఠ, భక్తిని ఇతర భక్తులు ఆదర్శంగా తీసుకోవాలని గురుస్వాములు పేర్కొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ముద్దం సునీల్, ముధం రాము, వెంకట్రాములు, సందీప్, ప్రేమ్ సుధాకర్, తమ్మి రెడ్డి, శ్రీకాంత్, అంబదాస్ తదితర భక్తులు, స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



**కోస్గి సూర్య న్యూస్:** మండల పరిధిలోని సర్జఖాన్ పేట్ జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణ కొరకు పోలీసు చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి విద్యార్థులకు వివరించినట్లు ప్రధానోపాధ్యాయులు కృష్ణ గౌడ్ తెలిపారు.బుధవారం జిల్లా వినీత్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని షీ టీమ్ పోలీసులు తెలిపారు. మహిళల భద్రత, విద్యార్థినిలు చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు.ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని సూచించారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి ఫోన్ ల వినియోగానికి ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని అన్నారు. ఫోన్లకు అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా షి టీమ్ నంబర్ 8712670398 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని షి టీమ్ పోలీసులు బాలరాజు, చెనప్ప, జ్యోతి, కవిత,అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం - వాహనదారుల ఆగచాట్లు : గుంతలో పడిన కారు, బైక్



**గద్వాల్ సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని గద్వాల – అయిజ రహదారి మెలచెర్వు చౌరస్తాలో రోడ్డు పనుల్లో భాగంగా తవ్విన రోడ్డులో పిల్లిగుండ్ల కాలనీకి వెళ్లే ప్రధాన తాగునిటీ పైప్ లైన్ పగిలింది. తొవ్విన లోతైన గుంతలో నీరంతా చేరి రోడ్డు కనిపించకుండా మారింది. దీంతో వాహనదారులు గమనించకుండా వెళ్లడంతో ఓ కారు ద్విచక్ర వాహనదారుడు ఆ గుంతలో పడిపోయారు. అక్కడే ఉన్న ఓ జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు. మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై రాగా గుంతలో పడిపోయాడు. ద్విచక్ర వాహనాన్ని ఆ వ్యక్తిని బయటకు లాగారు. రోడ్డు పనుల్లో ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇలా ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్దకల్ మండల కేంద్రంలో శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి జాతర ఉండడంతో ఈ రహదారి గుండా రాకపోకలు పెరిగిపోయాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కాంట్రాక్టర్ స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఉమెన్స్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ స్పెషలాఫీసర్ షకీలా భాను



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా బాలికల కళాశాలను తనిఖీ చేసిన స్పెషలాఫీసర్ షకీలా భాను రూమ్స్ కిచెన్ రూమ్ ఆఫీస్ లివింగ్ రూమ్స్ ను చెక్ చేయడం జరిగింది పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ హుస్సేనప్ప తెలియజేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలని తెలిపారు వంటగదిని శుభ్రంగా ఉంచాలని వంట పాత్రలు సుబ్రహ్మణ్యం కడిగి చేయాలన్నారు భోజనంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని తెలియజేశారు విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి సంతోషం వ్యక్తపరిచారు.

## మీడియా సెంటర్, ఎంసిఎంసి కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజా వాణిహాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిట రింగ్ కమిటీ సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఎన్నికలతో ముడిపడిన అంశాలకు సంబంధించి ఫోన్ ద్వారా ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అని ఆరా తీశారు.

## ఘనంగా పడమటి అంజన్న ప్రభోత్సవం



**మక్తల్ సూర్య న్యూస్** పట్టణంలోని పడమటి ఆంజ నేయ స్వామి బ్ర హ్మో త్స వా ల్లో భాగంగా.. బుధవారం రెండో రోజు ప్రభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పవమాన హోమం చేశారు. సాయంత్రం నెమలి వాహనంపై స్వామి వారి ఉత్సవ మూర్తిని ఉంచి ఊరేగించారు. అనంతరం ప్రభోత్సవంలో భాగంగా చిన్న రథంపై స్వామి వారిని ఉంచి భక్తులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రాణేశాచారి, ఈవో కవిత, అర్చకులు ఆనంద తీర్థాచారి, విష్ణు తీర్థాచారి,అరవిందాచారి, విద్వాన్ రాఘవేంద్రాచారి, గోవింద్ రావు, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ధార్మిక సంస్థల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. నేడు పడమటి అంజన్న రథోత్సవం.. గురువారం పడమటి ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉండడంతో కట్టుదిట్ట ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులు సైతం నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్స్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్ కర్నూల్, ప్రతినిధిసూర్య న్యూస్:** ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్. బుధవారం కొల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కొల్లాపూర్, కోడేరు పోలీస్ స్టేషన్ల ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి ఏ విధంగా ఉంది, నామినేషన్ క్లస్టర్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అదేవిధంగా రౌడీ షీటర్ల వివరాలను తెలుసుకుని, వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ తమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు నేర నిరోధక చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చురుకుగా ముందుకు రావాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల సందర్శన సమయంలో స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# అధికారులు నామినేషన్ పత్రాలలో క్షుణ్ణంగా పరీక్షించాలి

**- ఎంతటి వారైనా క్రమశిక్షణ పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**పెబ్బేరు సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం ఉదయం మూడో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు మండలంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ . కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సర్పంచ్ గాని, వార్డు మెంబర్ గానీ పోటీ చేయు అభ్యర్థికి ప్రతిపాదించే వ్యక్తి ఏ కులం వారైనా అయ్యుండొచ్చని అందులో సందేహం అవసరం లేదని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చతప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. తాసిల్దార్ మురళి గౌడ్ ఎంపీడీవో తదితర అధికారులు పాల్గొన్నారు

# రానున్న పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలకై కృషి చేయాలి

**- పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలి**

**- విద్యార్థులు చదువులో రాణించే విధంగా నాణ్యమైన బోధన అందించాలి**

**- డీఈఓ రమేష్ కుమార్**



**లింగాల, సూర్య న్యూస్:** విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం లింగాల మండలంలోని దత్తారం, కోమటికుంట, అవుసలికుంట, అంబటిపల్లి, శా యిన్ పేట పాఠశాలలు, లింగాల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలను సందర్శించి సబ్జెక్టులలో గల సిలబస్ పూర్తిగా అయ్యాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం వివరాలపై అడిగి తెలుసుకొని విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కేజీబీవీ విద్యార్థుల ఇంటర్, పదో తరగతి సబ్జెక్టుల్లో సామర్థ్యాలను పరిశీలించి సలహాలు సూచనలు అందజేశారు. మార్చి 16 నుంచి 10వ తరగతి పరీక్షలు ఉన్నందున,మెరుగైన ఫలితాలు సాధించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను పరీక్ష కాలపరిమితిలో సమాధానాలు రాసేలా ప్రతిరోజు కొంత సమయంలో చిన్న చిన్న పరీక్షలు నిర్వహించి సన్నద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం అవసరమైన అన్ని పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించాలని, ప్రతి రోజూ ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, లింగాల మండల విద్యాధికారి బషీర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎమ్మార్వో నరేందర్



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. రిజిస్టర్స్, స్టాక్ రూమ్ కిచెన్ రూమ్ ఆఫీస్ రూమ్ లివింగ్ రూమ్ చెక్ చేయడమైనది పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ నర్సింలకు తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు.భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యతతో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757